తీన్మార్
తెలుగు దినపత్రిక

# చొరబడుతున్న డ్రాగన్

చైనా బుద్ధి ఎప్పుడూ వంకరే. ఎదురుపడినప్పుడు ముసిముసి నవ్వులు, మెచ్చుకోలు ప్రకటనలు, అలా వెళ్లగానే భారత్‌పై విషంకక్కడం చైనా నైజం. భారత్‌తో సాధారణ సంబంధాల కోసం తమ ప్రభుత్వం ఎదురు చూస్తోందని చైనా విదేశాంగ మంత్రిగా ఇటీవల ప్రమా ణం చేసిన క్విన్‌గాంగ్ అన్నారు. అంతకుముందు ఈ పదవిని నిర్వహించిన వాంగ్ యీ కూడా ఇదే మాట ఎన్నో సార్లు అన్నారు. వారు విధి నిర్వహణలో భాగంగా ఆ మాట అంటూ ఉంటారు. అసలు నిర్ణయాధికారం దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ చేతిలో ఉందనే విషయం అందరికీ తెలుసు. లడఖ్ తూర్పు ప్రాంతంలో గాల్వాన్ లోయలోకి చైనా సైనికులు చొచ్చుకుని వచ్చినప్పుడు మన సైనికులు తలబొప్పికట్టే రీతిలో గట్టి సమాధానమి చ్చారు. ఇరుదేశాల మధ్య జరిగిన ఘర్షణలో మన సైనికులు 20 మంది మరణించారు. వారిలో నల్గొండ జిల్లాకు చెందిన మేజర్ సంతోష్‌బాబు కూడాఉన్నారు. ఆ ఘర్షణలో చైనా వైపు భారీగా ప్రాణనష్టం జరిగింది. అయితే, అదేమీ లేదంటూ బుకాయిస్తూ వచ్చిన చైనా చివరికి చావుకబురు చల్లగా చెప్పినట్టు తమవైపు కూడా సైనికుల నష్టం జరిగిందని అంగీకరించింది. ఇది జరిగిన తర్వాత ఇరుదేశాల సైనిక కమాండర్ల స్థాయిలోనూ, ఉన్నత దౌత్యాధికారుల స్థాయిలో సమావేశాలు జరిగా యి. యథాతథ స్థితి కొనసాగించాలని నిర్ణయించారు. అయితే, ఆ నిర్ణయాన్ని చైనా మూణ్ణాళ్ళ ముచ్చటగా తుంగలోకి తొక్కింది. తూర్పు లడ ఖ్ ప్రాంతంలో మన దేశానికి చెందిన పెట్రోలింగ్ పాయింట్లు మొత్తం 65 ఉండగా, వాటిలో 26 పాయింట్లను చైనా తన ఖాతాలో వేసుకుంది. ఈ పెట్రోలింగ్ పాయింట్లు కారాకోరం నుంచి చూమూరు వరకూ ఉన్నాయి. సరిహద్దులలో భారత దళాలు ఈ ప్రాంతంలో గస్తీ కాస్తుంటాయి. అంటే మన అధీనంలోనివే. అయితే. వీటిని కోల్పోవడం గురిం చి అడిగితే కాలక్రమంలో పెట్రోలింగ్ పాయింట్లు తగ్గు తాయంటూ వితండవాదం మొదలు పెట్టింది. ఈ 26 పాయింట్ల ప్రాదేశిక సరిహద్దు ప్రాంతంపై హక్కును భారత్ కోల్పోయిందన్న విషయాన్ని ఇటీవల ఢిల్లి%ం%లో జరిగిన అత్యున్నత పోలీసు అధికారుల సమావేశంలో లడఖ్ పోలీసు అధికారులు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు. అయితే, ఈ నివేదికకు ఆధారం లేదంటూ రక్షణ మంత్రిత్వ శాఖ అధికారులు తోసిపుచ్చారు. వాస్తవాధీన రేఖ వద్ద మన భూ భాగమేదీ అన్యాక్రాంతం కాలేదని రక్షణ శాఖ వర్గాలు స్పష్టం చేశాయి. ప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్ షా, భద్రతా వ్యవ హారాల సలహాదారు అజిత్ దోవల్ వంటి అతిరథులు హాజరైన సమావేశంలో లడఖ్ పోలీసులు అబద్ధపు నివేదికను సమర్పిస్తారా? ఇది కేవలం రక్షణ శాఖ బుకా యింపు మాత్రమేనని అనుకోవల్సి వస్తోంది. రక్షణ శాఖ అధికారులు గతంలో కూడా ఇదే మాదిరిగా మన భూ భాగం అన్యాక్రాంతం కాలేదంటూ బుకాయిం చారు. ఆశ్చర్యమైన విషయమేమంటే, గతంలో ఆక్రమించిన 90వేల చదరపు మైళ్ళ భూభాగం ఇంకా చైనా అధీనం లోనే ఉందని సమాచార హక్కుచట్టం కింద ఒకరు అడిగి న ప్రశ్నకు ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చింది. ఆ భూభాగం తిరిగి మన ఆధీనంలోకి రాలేదు సరికదా, కొత్తగా, పెట్రోలింగ్ పాయింట్లు కోల్పోవడం భారత్‌లోకి చైనా చొరబడేందుకు చేస్తున్న యత్నాలకు అద్దం పదు తోంది. గాల్వాన్ ఘర్షణ సమయంలో కూడా కొంత ప్రాంతాన్ని ఆక్రమించింది. అయితే, తమ వైపు సరిహద్దు ల్లో రోడ్డు, వంతెన నిర్మాణ పనులవల్ల కొంత మేర భారత భూభాగంలోకి వచ్చినట్టుగా కనిపించి ఉండవచ్చని చైనా సరిహద్దు అధికారులు వివరణ ఇచ్చారు. అంటే, అది చొరబాటు అని అంగీకరిస్తూనే, తాత్కాలికమేనని చెప్పడం చైనా నంగనాచితనానికి నిదర్శనం. అయితే, సరిహద్దులలో మన వైపు అంగుళం అంగుళం చొప్పున సలామీ స్లైసింగ్ పేరిట చైనా దళాలు చొచ్చుకుని రావడం వల్లనే%ం% ఈ పెట్రోలింగ్ పాయింట్లు తగ్గిపోయాయన్న వాదం సరైనదే కావచ్చు. ఒక్కొక్క అంగుళం చొప్పున భారత భూభాగంలోకి చొచ్చుకుని రావడం చైనా వ్యూహంగా కనిపిస్తోంది. ఈ తరుణంలో మన భద్రతా దళాలు మరింత మెలుకవతో, చైనా కదలికలను గమ నిస్తూ ఉండాల్సిన అవసరం ఉంది. అమెరికా లో తుపాకీ చేతిలో ఉ ంటే ఎవరు ఏ సమయంలో కాల్పు లు జరుపుతారో తెలియదు. అక్కడ భద్రతాసిబ్బంది గస్తీ తిరుగుతున్నా సామాన్యుల ప్రాణాలకు రక్షణ లేదు. తుపాకీ లైసెన్స్‌ని సంపాదించడం ఎంతో తేలిక. అది చేతి లో ఉంటే ఆత్మహత్యలు చేసుకుంటారు కొందరు. ఎదుటి వారిపై కాల్పులు జరుపుతారు మరి కొందరు. ఏడాదికి 40,600 మందిఈ తుపాకీ సంస్కృతికి మరణిస్తున్నట్టు సర్వేలో తేలింది. అమెరికాలో స్వేచ్ఛ ఎంత ఉందో ప్రజల ప్రాణాలకు అంతకు ఎన్నో రెట్లు రిస్క్ ఉంది. అమెరికాలో తుపాకుల సంఖ్య అక్కడ జనాభాతో పోటీ పడుతోందన్న వ్యాఖ్యల్లో అసత్యం లేదు. వ్యంగ్యం అంతకన్నా కాదు. తుపాకీ లైసెన్సులు సంపాదించడం అక్కడ ఎంతో సులభం. పెద్ద వారి వద్దనే కాదు. పిల్లల వద్ద తుపాకులు ఉండటం అక్కడ నేరం కాదు. అందుకే, అమెరికాలోని పాఠశాల్లో, కాలేజీల్లో కాల్పుల మోతలు ఈ మధ్య ఎక్కు వ అవుతున్నాయి. ప్రతి వంద మందికీ 121 తుపాకులు న్నట్టు సర్వేలో తేలింది. యెమన్‌లో ప్రతి వంద మంది లో 52 మందికి గన్‌లు ఉన్నాయి. అమెరికా తర్వాతి స్థానంలో యెమన్ ఉంది. అంతర్జాతీయంగా ఇంకా పెక్కు నగరాలు, ప్రాంతాల్లో తుపాకీ సంస్కృతి రాజ్యమే లుతోంది. ప్రపంచంలో తమది అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని చెప్పుకునే అమెరికాలోఈ విష సంస్కృతి ఒక్క రోజులో కాదు. అనేక సంవత్సరాల నుంచి చాపకింద నీరులా వ్యాపిస్తోంది. ఇతర దేశాల నుంచి వచ్చిన వారిపై ఓ కన్నేసి ఉ ంచుతారు. అందులో భారతీయులం టే వారికి ఆప్యాయంతో పాటు ద్వేషం కూడాఉంది. దేశంలోని ఉద్యోగాలన్నీ విదేశీయులు ముఖ్యంగా చైనీయులు, భారతీయులు కొల్లగొట్టుకుని పోతున్నారన్న దుగ్ధ కూడా ఉంది. పాలకులను బట్టి ఇది మరింత ఎక్కువ అవుతూ ఉంటుంది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షునిగా ఉన్నప్పుడు అక్కడి ఎన్నారైల ఓట్ల కోసం మన ప్రధాని నరేంద్ర మోడీని పొగిడేవారు. ఆయన హయాంలో భారతీయు లపై అనేక దాడులు జరిగాయి. ముఖ్యంగా, గ్యాస్ స్టేషన్ల లో, రెస్టారెంట్లలో పని చేసే వారిపై ఎక్కువగా కాల్పులు జరిగాయి. ఆయన మోడీతో ముసిముసి నవ్వులతో మాట్లాడుతుండగానే, ఆ వైపు భారతీయుల ప్రాణాలు కాల్పుల మోతలో గాలిలో కలిసి పోతూ ఉండేవు. బిడెన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ సంస్కృతి మరింత పెరిగింది. ఉన్నత పదవుల్లో, ఉద్యోగాల్లో తమ దేశంలో స్థిరపడిన భారతీయులను నియమిస్తున్నామం టూనే చదువు కోసం వెళ్ళిన వారినీ, చదువుకుంటూ ఉద్యోగాలు చేసుకుంటున్న వారినీ తుపాకీ కాల్పులకు బలి చేస్తున్న వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవడం లేదు. తమ అవసరాల కోసమే వారు ఇతర జాతుల వారిని వృత్తి ఉ ద్యోగాల్లోకి తీసుకుంటున్నారు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కొద్ది రోజుల క్రితం సరిహద్దుల్లో తమ దళాల కదలికల తీరును గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు.

# అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

**- వంటి మోకాళ్లపై నిరసన**
**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ డిమాండ్**



మక్తల్, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజ్ డిమాండ్ చేశారు. సిఐటియు, జేఏసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా గురువారం నాడు మఖ్తల్ మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న 11 వరోజు సమ్మె రిలే నిరాహార దీక్షలో గోవింద్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని వారి నీఉద్దేశించి మాట్లాడారు. గత 48 సంవత్సరాల నుండి ఐసిడిఎస్ లో తెలంగాణ రాష్ట్రంలో 70000 మంది అంగన్వాడి ఉద్యోగులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. వీరిని రాష్ట్ర ప్రభుత్వం కట్టు బానిసల్ల వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమ దోపిడికి గురి చేస్తుందని. వీరందరినీ షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు బెదిరింపులు మానుకొని రాష్ట్ర జేఏసీ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. కనీస వేతనం 26000 చెల్లించాలని, పింఛన్ ఈఎస్ఐ పీఎఫ్ వర్తింపజేసి ఇతర సదుపాయాలు కల్పించాలని గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు. గ్రాట్యూటీ అమలు చేయాలని, ఉ ద్యోగ విరమణ అనంతరం టీచర్లకు పది లక్షలు, ఆయలకు ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయసు 65 ఏళ్ల నుండి 60 సంవత్సరాలకు తగ్గించాలని వారికి ఐదు లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని ఉద్యోగ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పిల్లలకు ఐదు రూపాయలు, గర్భిణులు బాలింతలకు పది రూపాయల చొప్పున ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు , అంగన్వాడీలు మంజుల , నర్సింగమ్మ, సుజాత, అనిత, అనురాధ, రాజేశ్వరి, రాధిక, భాగ్యలక్ష్మి, బసవలింగమ్మ, వెంకటమ్మ, ఉమాదేవి, మణెమ్మ, శ్రీలత, తిరుపతమ్మ, ప్రమీల, పద్మ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణకై మక్తల్ లో రాస్తారోకో




మక్తల్, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): ఎస్సి వర్గీకరణ జరుగుతున్నా ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ, మక్తల్ నియోజకవర్గం లో అంబేద్కర్ సర్కిల్లో మాన్య శ్రీ మంద కృష్ణమాదిగ పిలుపు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తా రోకో చేపట్టారు. ఈ కార్యమంలో ఎమ్మార్పీఎస్ నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఇంచార్జి బోడి తేజ మాదిగ, మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఎస్సి ల ఏబీసీడీ వర్గీకరణ భీల్లు పెట్టి చట్టభద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెస్పి నారాయణ పేట జిల్లా అధ్యక్షులు గుడిసె వెంకటయ్య మాదిగ మాట్లాడుతు బీజేపి పార్టీ అధికారంలోకి వస్తే 100రోజుల్లో వర్గీకరణ కు చట్ట బద్దత కల్పిస్తామని మాట ఇచ్చి ఇప్పటి వరకు బీజేపి అగ్రనేత లు కూడా మీడియా లో మాట్లాడుతూ కూడ అనుకూలంగా ఉ న్నామన్నారు. కాబట్టి ఇచ్చిన మాట ప్రకారం నేడు జరుగుతున్నా ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల లోనే ఎస్సి వర్గీకరణ కు చట్ట బద్దత కల్పించాలన్నారు. మా యొక్క ఆకాంక్ష కు అనుకూలంగా బీజేపి నిర్ణయం తీసుకుంటే మేము కృతజ్ఞతను చుయిస్తామన్నారు. లేదంటే బీజేపి పార్టీకి వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చేపు తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు వెంకటయ్య, జిల్లా నాయకులు హన్మాంతు, డీకే నర్సింహా, మక్తల్ మండల అధ్యక్షులు భీమేష్, నాయకులు జె అంజప్ప, రాములు, కే.అంజప్ప, కొండయ్య, లింగన్న, మక్తల్ నియోజకవర్గ ఇంచార్జి బోడి తేజ, బి.వెంకటేష్, ఎచ్.వెంకటేష్, అంబేద్కర్ సంఘము అధ్యక్షులు పృథ్వి రాజ్, అంబేద్కర్ సంఘము నాయకులు నరేష్, మాగనూర్ మండల నాయకులు కృష్ణ, దినేష్, శంకర్, అనిల్, సునీల్, కుర్మయ్య, టీ.వెంకటప్ప, కృష్ణ, మండల నాయకులు పరశురామ్, కృష్ణ మండల విహెచ్పిఎస్ నాయకులు కర్రెప్ప, జగ్గీలి తాయప్ప, తదితరులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "వ్యాక్సిన్, ఇంమ్యునైజేషన్ పై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలి"




ఆలేరు, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): వ్యాక్సిన్, ఇంమ్యునైజేషన్ పై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆక్షన్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక టిఎన్జివో భవనంలో వ్యాక్సిన్ మరియు ఇంమ్యునైజేషన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు టీకాలు వేయించడంలో ఎక్కడా డ్రాపౌట్స్ లేకుండా తగు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఆక్షన్ ఎయిడ్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండీ.ఇర్ఫాన్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల కుటుంబాలు ఉన్నచోట మరియు సంచార జాతుల కుటుంబాల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని అన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, డాక్టర్ నవీన్, ఎస్తేరా రాణి, లు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం ఉద్యమ కారులు ఎండీ కుర్శిద్ పాషా, డిహెచ్ఎన్ పెద్దలక్ష్మి, ఆక్షన్ ఎయిడ్ ప్రతినిధులు మాధవి, చంద్రకళ, ప్రేమలత, మాధవి, కవిత, స్వప్న, శ్రావణి, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మశాస్త్ర సేవా సమాజ్ ఆధ్వర్యంలో ధర్మప్రచారం

**- విఘ్నేశ్వరుని మండపాల వద్ద భజన కార్యక్రమం**
**- విశేషంగా పాల్గొంటున్న భక్తులు**



దేవరకొండ, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): సనాతన భారతదేశ హిందూ ధర్మం ప్రాత్యశాన్ని తెలియచేస్తూనే ఆచార వ్యవహారాలు సాంప్రదాయాలను కొనసాగించాలని ధర్మశాస్త్ర సేవా సమాజ్ నిర్వాహకులు తెలిపారు. గురువారం దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ప్రతిష్టించినటువంటి విఘ్నేశ్వరుని విగ్రహాల వద్ద భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రపంచంలో అనేకమంది గొప్ప గొప్ప వ్యక్తులు అనేక రకాల మైన వాటిపై పరిశోధనలు చేసి సైన్స్ పై పరిపుష్టి సాధించారు. కానీ భారతదేశంలో హిందూ ధార్మిక మైన పూజా మంత్రాలకు ఉన్న సైన్స్ ని కనిపెట్టలేకపోయారని తెలిపారు. ప్రతి పూజ ప్రతి మంత్రంలో ఒక గొప్ప సైన్స్ ఉందని వారు పేర్కొన్నారు. దేవాలయాన్ని సందర్శించినట్లయితే మొట్టమొదటిగా ధ్వజస్తంభం మెట్లు గర్భగుడి సాష్టాస్తూ సైన్స్ కు అందని గొప్ప ఎనర్జీ దేవాలయాల్లో ఉందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నవరాత్రులు ప్రతి దేవాలయం వద్ద భజన భక్తి హనుమాన్ చాలిస్ పట్టణం జరుపుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్మశాస్త్ర సేవా సమాజ్ నియమాల్లో భాగంగా తొమ్మిది నియమాలను ప్రతి ఒక్కరూ వినాయక మండపాల దగ్గర ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెండేకార్ కిషన్, అన్వేష్ రెడ్డి, మసన మణిదీప్, కేశ నరేష్, చిలువేరు అజయ్, కర్నాటిమణిదీప్, వలసని వెంకన్న, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తోనే రాష్ట్రాభివృద్ధి

**- కాంగ్రెస్, బీజేపీలతో తెలంగాణకు ఒరిగిందేమీ లేదు**
**- గులాబీ మయంగా మారిన మంత్రి క్యాంప్ ఆఫీస్**
**- జయహో నీళ్ల నిరంజనుడా అంటూ నినాదాలు**
**- కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిక**



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): మంత్రి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ లో చేరిన రేవల్లి కాంగ్రెస్ వార్డు మెంబర్ కాళ్ల బచ్చమ్మ, మండల యువజన ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ, మండల సోషల్ మీడియా కన్వీనర్ శివ కాశి, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు సిద్దు, బోర్ల సుబ్బయ్య, బీజేపీ నేత ప్రవీణ్ తదితరులు 55 మంది కండువాలు కప్పి పార్టీలోకి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆహ్వానించారు. అనంతరం నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, 48 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ సాగునీళ్లు, తాగునీళ్లు ఇవ్వకుండా పాలమూరును వల్లకాడు చేసింది.
ఆకలి చావులు, ఆత్మహత్యలు, వలసలే శరణ్యమయ్యాయి, 10 ఏళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిత్యావసరాల ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నది.
అధికారం కోసమే కాంగ్రెస్ అడ్డగోలు హామీలను ప్రకటిస్తున్నది. 9 ఏళ్లలో తెలంగాణ స్వరూపం సంపూర్ణంగా మారిపోయింది, కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో తెలంగాణ సమగ్రాభివృద్ధి చెందింది అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సేంద్రీయ ఉత్పత్తుల నిర్ధారణ కమిటీ సభ్యులు దొడ్ల రాములు, వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, జడ్పీటీసీ భీమయ్య, బీఆర్ఎస్ నేత శివరాంరెడ్డి, మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాకలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



ఆలేరు, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని గురువారం మండలంలోని కొలనుపాకలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కటకం మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అంకమల్లేశం, మాధురి పుండరీకం, నోముల వాసుదేవ్, ఎలగందుల రవి, మధురి యాదగిరి, అంకం రాజయ్య, వల్లాల బాలయ్య, నోముల రాములు, భోగ సత్యం, మంగళపల్లి జనార్ధన్, సుధాకర్, శేఖర్, నవీన్, తదితరులు ఉన్నారు.

# కవితక్క దీక్షతోనే దిగి వచ్చిన కేంద్రం

**- బిఆర్ఎస్ యువ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి**



ఆలేరు, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): ఎమ్మెల్సీ కవిత చేసిన దీక్షలతోనే కేంద్రం దిగివచ్చి మహిళా రిజర్వేషన్ల బిల్లును ఆమోదం తెలిపిందని బిఆర్ఎస్ యువ నాయకులు పాప కారి లక్ష్మి కాంత్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లోనే ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి సిఫారస్ చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఒకటై మహిళా బిల్లు పై ఆలు పెరగని పోరాటం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కవిత చేసిన పోరాటానికి అన్ని వర్గాల ప్రజల మద్దతు లభించిందన్నారు.

# ఇల్లు లేని పేదవారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయాలి

**- బండలేమూర్ గ్రామ సర్పంచ్ మంగా శ్రీనివాస్**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): బండలేమూర్ గ్రామంలో ప్రజల సమక్షంలో ఇల్లు లేని అతి పేదవారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయాలని బండలేమూర్ గ్రామ సర్పంచ్ మంగా శ్రీనివాస్ ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. ఊరికి రెండో మూడో కాకుండా ఊరు మొత్తం సర్వే చేసి నిజంగా ఇల్లు లేని వారికి న్యాయం జరిగేటట్టు, ఉన్నవారికి ఇల్లు ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తుంది కావున, అసలైన పేదవారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ మంగా శ్రీనివాస్ తెలిపారు.

# మహిళా బిల్లు ఆమోదం పట్ల హర్షం

**- బిజెపి నేత రచ్చ శ్రీనివాస్**



యాదగిరిగుట్ట టౌన్, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రవేశపెట్టి ఆమోదించడం పట్ల బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న అనేక సాహసోపేతమైన బిల్లులు మోడీ నాయకత్వంలో ప్రవేశపెట్టి ఆమోదించడం మోడీ పనితీరుకు నిదర్శనమని అన్నారు. మహిళలకు ఎంతో ఉపయోగపడే బిల్లు ప్రవేశపెట్టినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బాలికల ప్రధానోపాధ్యాయురాలు కి సన్మానం




రాజాపేట, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలిగా చక్కటి విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న కోదాడి మల్లెమాల ను గురువారం పాఠశాలలో మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర రజక సంఘం నాయకులు సట్టు తిరుమలేష్ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

భువనగిరి, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): భువనగిరి మండలంలోని వనపర్తి గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 200, మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది, ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 50 మందిని రిఫర్ చేశారు. వీరిని ప్రవేట్ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ లు డాక్టర్లు ఇంద్రా, హరి, రవితేజ రెడ్డి, యశ్వంత్, ఆర్మిత, హవ్య మార్కెటింగ్ ఇంచార్జి కుమార స్వామి, బాలకృష్ణ, చెరాలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పోరాటాలే మా ఎజెండా

**- సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీలో 10 కుటుంబాలు చేరిక**

**- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**



భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): ప్రజా పోరాటాలే మాఎజెండాగా ముందుకెళ్తున్నామని సీపీఐ(ఎం.ఎల్) ప్రజా పంథా రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తెలిపారు. ఈ రోజు రామన్నపేట మండలం పల్లివాడ గ్రామంలో వివిధ పార్టీల నుండి జక్కుల యాదగిరి అధ్వర్యంలో 10కుటుంబాలు సీపీఐ ఎం.ఎల్ ప్రజాపంథా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన జక్కుల యాదగిరి,అనంతోజు నరసింహ చారి, పోలెబోయిన మల్లయ్య, ఉప్పలపల్లి లక్ష్మయ్య, పావిరాల నరసింహ, దుదిమెట్ల అశోక్, నీలమ్మ,అన్న పూర్ణ, నాంపల్లి శ్రీను, మత్స్యగిరి, కన్నెబోయిన శివ కు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,పార్టీ రాష్ట్ర నాయకులు గోకినపల్లి వెంకటేశ్వర రావు కలసి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో పేద ప్రజలకు బతుకులేకుండ చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. జిల్లాలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు ఇసుక దందా, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ ప్రజా సంపదను దోచుకుంటున్నారని అన్నారు. దోపిడీని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, దాడులు చేస్తూ ప్రజలను బయభ్రంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రజలు ఎక్కడ దోపిడీకి గురవుతున్నారో అక్కడ ప్రజాపంథా పార్టీ ఉంటుందని తెలిపారు. అందులో భాగంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపంథా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు గోకినేపల్లి వెంకటేశ్వర రావు, ఉమ్మడి జిల్లా బాధ్యులు కొత్తపల్లి శివ కుమార్, పిడిఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ నాయకులు కందుకూరి కొండయ్య, నర్సయ్య, ఐఎఫ్టియు నాయకులు భూక్యా రాంజీ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతం అయిన ఎమ్మార్పీఎస్, ఏమ్మెస్పి మహా దీక్షలు



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): పీడిత వర్గాల ఆశాజ్యోతి మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ, 59 ఉప కులాల కు సంబంధించిన ఏ బి సి డి వర్గీకరణ అమలు చేయుటకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ మంచాల, యాచారం మండలాలోని ఇంచార్జ్ లు, మాదిగ కో ఇంచార్జ్ లు అందరూ కలిసి గురువారం రోజు ప్రధాన రహదారులైనటువంటి నాగార్జున సాగర్ హైవేపై రోడ్లు దిగ్బంధం చేసినారు. ఈ పార్లమెంట్ సమావేశాలలో ఏ బి సి డి వర్గీకరణకై సాధనకై మహా జననేత పిలుపుమేరకు ఈ యొక్క కార్యక్రమాన్ని ఉధృతం చేశారు. పార్లమెంట్ సమావేశాలలో ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టుకుంటే రాబోయే ఎన్నికలలో మాదిగల మాదిగ ఉపకులాల అగ్రహానికి బిజెపి ప్రభుత్వం పతనం తప్పదని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలో మాదిగలకు మాదిగ ఉప కులాలకు సంబంధించిన వర్గీకరణ అమలు చేస్తామని మాదిగల ఓట్లతో గద్దెరెక్కిన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరములు గడుస్తున్న ఇప్పటివరకు వర్గీకరణ చేయకుండా కాలయాపన చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్నారని మండి పడుతున్నారు. ఈ ఉద్యమంలో ముఖ్య ప్రాత్ర పోషిస్తున్నటువంటి రాష్ట్ర నాయకులు కాళ్ల పాండు, మాదిగ ముత్యాల శివకృష్ణ, మూలి మహేష్ మాదిగ, సిద్దాపురం శ్రీకాంత్ మాదిగ, కందికంటి ఆనంద్ మాదిగ, మండలలో ఉన్న గ్రామాలకు సంబంధించినటువంటి మాదిగలు మాదిగ, ఉపకులాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

**- కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన అంగన్వాడీలు**

**- అంగన్వాడీల సమ్మె పట్ల కెసిఆర్ నుండి వైఖరి నశించాలి**

**- అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజ్యలక్ష్మి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, కిషన్**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి మొండి పంత మానుకోవాలని నిరసిస్తూ ఇబ్రహీంపట్నంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజ్యలక్ష్మి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, కిషన్ మాట్లాడుతూ చట్టబద్ధంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే సమ్మె విచ్చిన్నం చేయడానికి సిడిపివోలు, సూపర్వైజర్లు అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేసి అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ ఏర్పడి నుంచి అతి తక్కువ వేతనం నుంచి పని పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని గుర్తు చేశారు. బాలింతలకు చిన్న పిల్లలకు వంట వాండడానికి వంట గ్యాస్ కూడా ప్రభుత్వం సరఫరా చేయకుండా అంగన్వాడి కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను విచ్చిన్నం చేయడానికి పోలీసు యంత్రంగాని ఉపయోగించి అంగన్వాడి టీచర్లను సిఐటియు నాయకులపై తీవ్రమైన దాడి చేసి అరెస్టులు చేయడం సరైనది కాదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జేఏసి నాయకులతో చర్చలు జరిపి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు అమలు చేసి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా శుక్ర, శనివారాలలో ప్రాజెక్టు ఆఫీస్ల ముందు జరిగే రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని అంగన్వాడీ టీచర్ ఆయనకు వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బుగ్గరాములు, పోచమని కృష్ణ, చందు నాయక్, అంగన్వాడీ టీచర్లు బాలమణి, బేబీ, గీత, సంతోష, అండాలు, పద్మ, యాదమ్మ, ప్రేమలత, శోభ, విజయలక్ష్మి, వైదేవి, పద్మ, జ్యోతి, వరలక్ష్మి, జంగమ్మ, కలమ్మ, అరుణ, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారిణి

**- అభినందించిన మాంటిస్సోరి స్కూల్ యాజమాన్యం**

పెబ్బేరు,సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్):జిల్లా స్థాయి (ఎస్జీఎఫ్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలలో ప్రతిభ కనబరిచిన 8వ తరగతి సింధు ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన 10వతరగతి చదువుతున్న బి.నందిని మాంటిస్సోరి స్కూల్యాజ మాన్యం అభినందించారు. విద్యార్థులను క్రీడలలో కూడా రాణించే విధంగా చేయడమే తమ లక్ష్యమని ప్రిన్సిపాల్ రాజేందర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

**- బిఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని**





నకిరేకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): అంగన్వాడీ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలుచేసి వారి సమస్యలను పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నకిరేకల్ మునిసిపల్ చౌరస్తాలో అంగన్వాడీ కార్మికుల సమ్మె 11వ రోజుకు చేరిన సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పాల్గొని దీక్షకు తమ సంఘీభావం, పూర్తి మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ లొ మళ్ళీ అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బంది, కాంట్రాక్టు, ఔట్సోరిసింగ్, అంగన్వాడీ ఉద్యోగులను ఒక్క సంతకంతో పర్మినెంట్ చేస్తామని ప్రగల్భాలు పలికి నేడు అదే కేసీఆర్ హామీలను అమలుచేయకుండ రోడ్డున పడేసే ప్రయత్నం చేస్తున్నడని కేసీఆర్ మెడలు వంచి హక్కులను సాధించేవరకు ఆగేది లేదని తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అంగన్వాడీ కార్మికుల సమ్మెకు మద్దత్తు తెలిపారని తాము అధికారంలోకి వస్తే మొదటి సంతకంతోనే అన్ని రంగాల్లో వివిధ హోదాల్లో పనిచేసే కార్మికులందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన కేసీఆర్ దొరల పాలనను గద్దెదించి సమిష్టిగా బహుజన రాజ్యం తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, యోగి, మహేష్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వంటెపాక వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిశెట్టి నాగమణి, అరుణ, శోభ, చంద్రమ్మ, శుభాషిణి, జయమ్మ, లతిఫ, మంగ, లక్ష్మి, వెంకటమ్మ బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ

**- మంత్రి క్యాంప్ ఆఫీస్ లో పండుగ వాతావరణం**

**- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**







వనపర్తి టౌన్, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): మంత్రి క్యాంపు కార్యాలయంలో 106 మంది లబ్దిదారులకు రూ. 42.50 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నిరంజన్ రెడ్డి తన చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించి, వారితో సహపంక్తి భోజనం చేశాడు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాంతరంగా సంక్షేమ, అభివృద్ధి మరియు కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ ఉంది అన్నారు.

తెలంగాణలో ప్రవేశపెట్టిన పథకాలు కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, అమ్మవడి, న్యూట్రిషన్ కిట్, ఆసరా ఫించన్ల వంటి పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు. సంక్షేమ గురుకుల పాఠశాలలతో మారిన విద్యారంగ స్వరూపం, నూతన వైద్య కళాశాలలతో మారిన వైద్యరంగం, తెలంగాణ ఆసుపత్రులో జరిగే కాన్పులలో తెలంగాణ రికార్డులు సృష్టిస్తున్నాయి, మన ఊరు – మన బడి కార్యక్రమంతో మారిన విద్యారంగం, ఆపన్నులకు అండగా నిలిచేందుకే ముఖ్యమంత్రి సహాయనిధి, పేద, మధ్యతరగతి వర్గాలకు సర్కారు సాయంతో ఊరట లభిస్తుంది అన్నారు. తెలంగాణలో ప్రతి గడపకూ సంక్షేమం, ప్రతి గ్రామంలో అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు. ప్రజలందరూ పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలి. కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలపరచాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా మోర్చా ఆధ్వర్యం లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించినందుకు భారతీయ జనతా పార్టీ మంచాల మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు జయశ్రీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ బిల్లు కోసం కృషిచేసి సాధించిన ప్రదాని నరేంద్ర మోడీ కి యావత్ మహిళలోకం పక్షాన హార్దిక కృతజ్ఞతలు తెలియజేశారు. చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుంది అని దేశంలో మహిళ బిల్లు చర్చకు తీసుకొచ్చిన ఘనత ప్రదాని నరేంద్ర మోడీధీ అని, ఇవ్వాళ ఎంతో మంది మహిళలల చిరునవ్వుకు కారణం అయిందని అన్నారు. మహిళా బిల్లు ఆమోదంతో దేశవ్యాప్తంగా ఎంతో మంది మహిళలు ప్రజా ప్రతినిధులుగా మారానున్నారని మహిళలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు వింజమూరి వెంకట్ రెడ్డి, మండల ఇంచార్జ్ పాండల జంగయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, తిప్పాయిగూడ సర్పంచ్ చివరాల పాండు, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సత్యమ్మ, మహిళా మోర్చా నాయకులు రేఖ, రామాంజుల, కిసాన్ మెర్చ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బీజేవైయం మండల అధ్యక్షులు బండి రాజా గౌడ్, ప్రధాన కార్యదర్శి దండేటికార్ విజయ్, వినోద్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, అమర్ నాథ్,బిక్షపతి, నర్సిరెడ్డి, నర్ల కృష్ణ యాదవ్, నర్ల రమేష్ యాదవ్, గౌర కృష్ణ, వెంకటేష్, బోయిని నర్సింహ, వార్డు మెంబర్ లింగస్వామి, మహేందర్, కార్యకర్తలు, తధితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**- నిర్వహించిన బీసీ సమాజ్, అఖిలపక్ష ఐక్యవేదిక**

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలో బీసీ సమాజ్ మరియు అఖిలపక్ష ఐక్యవేదిక సంయుక్తంగా యాదవ సంఘం భవనంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంఘం సూర్యారావు, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తో సమావేశమై చట్టసభల్లో బీసీ వాటాల పై చర్చించారు. తదనంతరం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవనంలో బీసీల ముద్దుబిడ్డ ఆయన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ అధ్యక్షుడు సంఘం సూర్య రావు, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ రైతాంగ పోరాట యోధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు మరచిపోలేనివని, వారు పలు పోరాటాలు చేసి చట్టసభల్లో కూడా బీసీల కోసం పలుపోరాటాలు చేశారని ఎమ్మెల్యేగా ఉండి కూడా బిసి సమాజం కోసం ఆరాటపడుతూ తన జీవితాన్ని ప్రజలకై అంకితం చేసిన నిజమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బీసీ సమాజ్ అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్, ప్రజా కవి జనజ్వాల, ఎస్సీ మాంటింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, అడ్వకేట్ రమేష్, పునజ, అరుణ్, రమేష్, ఆంజనేయులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేర్చాలి

**- పేద విధ్యార్థుల ఉన్నత చదువుల కోసం బి ఎన్ ఆర్ ట్రస్టు అండగా ఉంటుంది**

**- బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేర్చాలి అని బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 200 మంది పేద విద్యార్థులకు ఉచిత బస్ పాసుల రుసుము ఆర్టీసి అధికారులకు గురువారం రోజు తన కార్యాలయంలో ఆర్టీసి అధికారికి అందజేశారు. ఈ సంవత్సరం మొదటి విడతగ జులై నెలలో 1000 మంది విధ్యార్థులకు బస్ పాసులు అందజేసిన విషయం తెలిసిందే, ఇంకా 200 మంది విధ్యార్థులు మిగిలిపోయారు అని నందివనపర్తి బిఎన్ రెడ్డి ట్రస్టు చైర్మెన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి ధ్రుష్టికి ఆర్టీసి అధికారులు తీసుకొచ్చారు. శేఖర్ రెడ్డి స్పందిస్తూ పేద విధ్యార్థుల కోసం వెంటనే వారికి రేపటి నుండే వాళ్ళకు బస్ పాసులు ఇచ్చే కార్యక్రమము మొదలు పెట్టండి అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమలులో విహెచ్పిఏస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్ళ జంగయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొంగళ్ళ జోగిరెడ్డి, ఆర్టీసి అధికారి బాల మల్లేష్, తధితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చరిత్రలో నిలిచిపోతాయి

**- బిఎస్పి పార్టీ మండల మహిళా కన్వీనర్ కక్కిరేణి శిరీష**




రామన్నపేట, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): తెలంగాణ సాధన కోసం తన మంత్రి పదవిని సైతం త్యజించిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 90 సంవత్సరాల వయసులో తెలంగాణ సాధన కోసం గడ్డకట్టే చలిలో ఢిల్లీలో ఉద్యమం చేసిన ఘనత ఆయనది. ఆ మహనీయుడి సేవలు తెలంగాణకే గర్వకారణమని బిఎస్పి మహిళా మండల కన్వీనర్ కక్కిరేణి శిరీష అన్నారు. భారత స్వాతంత్ర పోరాట, తెలంగాణ ఉద్యమ నేత, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా రామన్నపేట లో మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవల్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితాంతం బలహీన వర్గాల కోసం సేవ చేసిన ఘనత ఆయనదని ప్రశంసించారు. గాలి, నీరు ఉన్నంత వరకు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు చరిత్రలో నిలిచిపోతుంది. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక్క కులానికో మతానికో చెందిన వారు కాదని, ఆయన యావత్ తెలంగాణకే ఆస్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెల్లి మల్లయ్య యాదవ్, ఉపాధ్యక్షులు గునిరాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ, కోశాధికారి గట్టు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో ఆర్టీఐ దరఖాస్తు

**- పలు రకాల అంశాలపై దరఖాస్తు చేసిన ఆర్టీఐ కార్యకర్త చింత బాలయ్య**

**- జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ యాదవ్ పర్యవేక్షణ**


**- హాజరైన ఆర్టీఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా మున్సిపల్ కార్యాలయంలో చింత బాలయ్య అనే సమాచార కార్యకర్త పలు అంశాలపై సమాచార హక్కు చట్టం- 2005 ప్రకారం దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తు ను భువనగిరి జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ యాదవ్ పర్యవేక్షణలో ఆర్టీఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ అధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ మేనేజర్ సుమీత కి దరఖాస్తును అందజేశారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం సమాచార హక్కు చట్టం ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం బత్తుల గణేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం మీద ప్రతి ఒక్క పౌరుడు అవగాహనపెంచుకోవాలని, ఆర్టీఐ చట్టాన్ని ప్రజలకి ఒక వజ్రాయుధంగా పని చేస్తుందని, ఈ చట్టం ప్రకారం జరిగే అవినీతిని వెలికితీసే విధంగా పని చేసి,ప్రభుత్వ కార్యాలయాల్లో, పాలన విభాగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందదానికి దోహదపడుతుందన్నారు. గురువారం రోజున దాఖలు చేసి ఆర్టీఐ దరఖాస్తు ద్వారా సమాచారం ఎంత వరకు బహిర్గతం అవుతుందో, సమాచారం రావడానికి రాజకీయ, సామాజిక దృష్ట శక్తులు అడ్డు పడుతాయా లేక అని దరఖాస్తు గడువు ముగిసే వరకు వేచిచూడాలి.

# మృతురాల కుటుంబానికి ఆర్థిక సహాయం

**అందజేసిన ఇటికాల చిరంజీవి**





అడ్డగూడూరు, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): అడ్డగూడూరు మండల పరిధిలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన చుక్క యకమ్మ నిన్న కంచనపల్లి స్టేజ్ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందారు. వారి స్వగ్రామానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ.10,000/- ఆర్థిక సహాయం రూపాయలు కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు ఇటికాల చిరంజీవి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం మరణించిన యాకమ్మ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి, వారికి పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియ చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే అదే బస్సు ప్రమాదంలో గాయాలైన చుక్క ఐలమ్మ, మొగ్రిమేకల ఉమ, సూడిద లచ్చమ్మ, లను పరమర్శించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన వారితోపాటు చౌళ్ళరామరం గ్రామ సర్పంచ్ జోజి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చేడే మహేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అంబటి భాస్కర్ గౌడ్, కాటి చంద్రయ్య, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మొగ్రి శ్రీనివాస్ యాదవ్, చుక్క వెంకన్న, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, ప్రభు, కార్తిక్ రెడ్డి, మహేష్, మల్లేష్, హరీష్, తదితరులున్నారు.

# ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష్య,కార్యదర్శులపై పోలీసులు లాఠీ ఛార్జి

**- తీవ్రంగా గాయపర్చడాని ఖండిచండి**

**- ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్**

**- ప్రభుత్వ విద్యాసంస్థను కాపాడే బాధ్యత స్థానిక శాసన సభ్యులు మనోహరెడ్డికి లేదా ?**

**- ఎస్ఎఫ్ఐ సూటి ప్రశ్న**



ఖమ్మం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుండి పెద్దపల్లి పట్టణములో ఉన్న ప్రభుత్వ గర్ల్స్ జూనియర్ కళశాల సమస్యలు పరిష్కరించాలని దశలు వారిగా ఆందోళన కార్యక్రమాలు చేస్తోంది. ప్రస్తుతం ఉన్న గర్ల్స్ జూనియర్ కళాశాల బిల్డింగ్ శిథిలావస్థలలో ఉంది. కనీసం మౌలిక వసతులు లేక అమ్మాయిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలు ను ఎన్ని సార్లు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్లిన కనీసం స్పందించకుండా సమస్యలు పరిష్కారం చేయకుండా ఉన్నారు. ఉన్న పలంగ ఈరోజు ప్రభుత్వ గర్ల్స్ జూనియర్ కళాశాలను కూల్చివేసి అక్కడ అదే స్థలంలో జిల్లా గ్రంథాలయం కడుతామని భూమి పూజకు ఎర్పాట్లు చేశారు. భూమి పూజ చేయడానికి వచ్చిన అధికారులన, ప్రజా ప్రతినిధులను ఎస్ఎఫ్ఐ ఇక్కడ కాకుండా వేరే చోటకు గ్రంథాలయం తరలించాలని, పేద, మధ్యతరగతి అమ్మాయిలు చదువుతున్న మహిళ కళాశాల ఇక్కడే కట్టాలని, సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ ప్రజాప్రతినిధులను ప్రశ్నించింది. అధికార,పోలీసు బలంతో ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేసి, లాఠీచార్జి చేసి, జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు ప్రశాంత్, సిపెల్లి రవీందర్ లపై విక్షచణ రహితంగా పోలీసులుఇ దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. పెద్దపల్లి శాసన సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఒక ప్రైవేట్ విద్యా సంస్థకు చైర్మన్ అయ్యి ఉండి పేద విద్యార్థినీలు చదివే ప్రభుత్వ కళాశాలకు కూల్చివేయడానికి సిద్ధపడ్డారు. ఈ చర్యలు వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. లేకుంటే రాబోయే రోజుల్లో పెద్దపల్లి నియోజకవర్గంలో ఉన్న విద్యార్థిలోకం తగిన గుణపాఠం చెబుతారు. జిల్లా గ్రంథాలయం వేరే చోటకు తరలించి, ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కారం చేసి నూతన భవనం నిర్మించాలి. విద్యార్థి నాయకులపై దాడి చేసిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ఈ దాడిని, లాఠీచార్జీని ఖండిస్తున్నామని జిల్లా కార్యదర్శి ప్రవీణ్ తెలిపారు.


# పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం హర్షనియం

**- ఎన్నో సంవత్సరాల కల నెరవేరుతుంది**

**- ఓబిసి బిల్లును అమలు చేయాలి**

**- శ్రీకృష్ణ యాదవ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్**

**- మాజీ కౌన్సిలర్ విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షురాలు ఊరగాయత్రి**



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం హర్షించ దగ్గ విషయమని శ్రీకృష్ణ యాదవ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్ విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షురాలు ఊర గాయత్రి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నో సంవత్సరాల కల నెరవేరుతుందని, మహిళా బిల్లును వెంటనే అమల్లోకి తెచ్చి, ఓబిసి మహిళలను చేర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికలలోపే ఓబిసి మహిళా రిజర్వేషన్ బిల్లును అమలులోకి తెస్తే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎక్కడైతే మహిళను గౌరవించబడతారో అక్కడ దేవతలు ప్రత్యక్షమవుతారన్న నిజం ఇప్పుడు కలగానే మిగిలిపోతుందని తెలిపారు. ఈ బిల్లుకు సహకరించిన ప్రతి ఒక్క పార్టీకి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు బాగుపడాలంటే చట్టసపోసుల్లోకి వెళ్లి వాళ్ల సమస్యల మీద పోరాడినప్పుడే అవి చట్ట రూపంలోకి దాలుస్తాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల భ్రూణ హత్యలు, ఆత్మహత్యలు ఆగుతాయని అన్నారు. రిజర్వేషన్లు కేవలం ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా చట్టసభల్లో ప్రవేశించేందుకు కూడా ఓబీసీ బిల్లును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు కేవలం మహిళలు గ్రామానికి మండలానికి మాత్రమే పరిమితం అవుతున్నారని ఓబీసీ బిల్లు వెంటనే అమలు చేస్తే మహిళలు చట్టసభల్లోకి వెళ్లి అన్ని సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు ఓబీసీ మహిళా బిల్లును ప్రవేశపెట్టే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుంది

**- పాండవుల రాములు గౌడ్**

**- గణేశునికి ప్రత్యేక పూజలు**



రాజాపేట, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని కుర్రారం గ్రామంలో బసవేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణేశుని వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ పాండవుల రాములు గౌడ్, పాశం వేణుగోపాల్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రజలంతా సుఖశాంతులతో ఆయు రారోగ్యాలతో వర్ధిల్లాలని విగ్నేశ్వరుని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం



భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): సహకార సంఘాల ఉద్యమ నేత ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు రచ్చ యాదగిరి అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి వేరువేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం మంత్రి పదవిని సైతం త్యజించిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారు అన్నారు. 90 సంవత్సరాల వయసులో తెలంగాణ సాధన కోసం గడ్డకట్టే చలిలో ఢిల్లీలో ఉద్యమం చేసిన ఘనత ఆయనదన్నారు. ఆ మహనీయుడి సేవలు తెలంగాణకే గర్వకారణమని, భారత స్వాతంత్ర పోరాటం చేసిన ఆయన, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి, మలి, చివరి ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి కైరంకొండ నాగభూషణం, పున్న వెంకటేశం, సిరిపురం గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్స్, ఎంపీటీసీ బడుగు రమేష్, నాయకులు జిల్లా వెంకటేష్, సంగిశెట్టి సుదర్శన్, వనం విటల్, కైరం కొండ నందు, సూర పల్లి యాదగిరి, గంజి అశోక్, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మంత్రి ఆర్థిక సాయం

పెబ్బేరు, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, శాఖాపురం గ్రామానికి చెందిన మోడల నారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ మేకల రవికుమార్, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి విషయం తెలియజేయగా విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మృతుడి కుటుంబానికి 5వేల రూపాయలు పంపించగా మృతుడి కుటుంబానికి సర్పంచ్ రవి కుమార్ గురువారం అందజేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపీ కోట్ల బాలచంద్రా రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పగుడాల కృష్ణ నాయుడు, గ్రామ పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు బి.వెంకటయ్య నాయుడు, ఎర్ర బాలమ్మ, మోడల ఆంజనేయులు సాగర్, చిన్నపాగా రామకృష్ణ, మందడి బాలయ్య, మంగలి సాయి, అంజి, మహానంది సాగర్, మహదేవ్ నాయుడు, పరమేష్ నాయి, తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూంలను ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యే మేయర్



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తెలంగాణ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు నిర్మించిన 2,300 డబుల్ బెడ్ రూంలను మంత్రులు పట్నం మహేందర్ రెడ్డి, మహుముద్ అలీ, జి హెచ్ ఎం సి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తో కలిసి రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రారంభించారు.


పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీలోని హత్తిగూడలో 432 డబుల్ బెడ్ రూంలను గనుల భూగర్భ శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రారంభించారు. తట్టిఅన్నారంలో 1,268 డబుల్ బెడ్ రూంలను హోంమంత్రి మహమ్మద్ అలీ తో కలసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రారంభించారు.

అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని కుత్బుల్లాపూర్ గ్రామ అనుబంధ గ్రామమైన తిమ్మాయిగూడలో 600 డబుల్ బెడ్ రూంలను జి హెచ్ ఎం సి మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రారంభించారు.

# తుర్కపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్**

తుర్కపల్లి, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడుగా దేవరుప్పల మల్లేశంను అదేవిధంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ధ్యానబోయిన నవీన్ లను కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోరెడ్డీ జ్యోతి అయోధ్య రెడ్డి ఆదేశాల మేరకు నియామక పత్రాలను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్ట పడి పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,




మోతీరాంతండా సర్పంచ్ బానోత్ బిచ్చు నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వీసం రాజయ్య, సేవాదళ్ మండల అధ్యక్షుడు తలారి అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్, సోషల్ మీడియా కన్వీనర్ బండారి శ్రీను, బిల్యా నాయక్ తండా గ్రామ శాఖ అధ్యక్షుడు బూక్యా రమేష్ నాయక్, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బానోత్ మహేష్ నాయక్, నాయకులు జేరి పోతుల చంద్రయ్య, దేవరుప్పల బాలయ్య, గాజే యాదగిరి, పల్లపు వెంకటయ్య, జీట్ట కిషన్ యాదవ్, కోదారి పరమేశ్, గాజే మల్లేశం, గుంటి అంజి, గిద్దె అఖిల్, దొనకొండ రాజు, ఎల్లయ్య, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి స్వగ్రామంలో లడ్డు వేలం

**- లక్ష రూపాయలు పలికిన ఆదర్శ యువజన సంఘం వినాయకుని లడ్డు**

**- కైవసం చేసుకున్న కుంభం నర్సింహా**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): జిల్లాలోని చిట్యాల మండలం, ఉరుమడ్ల గ్రామంలో ఆదర్శ యువజన సంఘం ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డును గురువారం రోజు వేలంపాట వేశారు. ఈ వేలంపాటలో లడ్డు, శాలువా, హుండీ రూ.100000/- రూపాయలకి కుంభం నరసింహ కైవసం చేసుకున్నారు. ఈ వేలం పాట లో కైవసం చేసుకున్న కుంభం నరసింహ ను సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి సత్కరించి లడ్డు ను అప్పగించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ యువజన సంఘం కమిటీ సభ్యులు ఎంపీటీసీ పెద్ద బోయిన సత్తయ్య యాదవ్, ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉయ్యాల నాగరాజ్ గౌడ్, ఆవుల నరసింహ యాదవ్, పాకాల నరసింహ, బొడ్డు వెంకటేష్, సాగర్ల వెంకటేష్, సుంకరబోయిన నరసింహ, దోటి బిక్షం, మర్రి సురేష్ వేముల బిక్షం, సాగర్ల బిక్షం, ఉయ్యాల లింగస్వామి, ఉయ్యాల భాస్కర్, బిల్లా ప్రదీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ గొర్రెల పంపిణీ తో దర్జాగా బ్రతుకుతున్నాం

రాజాపేట, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): నా ఊరు జాల నా పేరు బర్మా పోచయ్య మా ఊరోళ్లంతా గొల్ల పోసాలు అనిపిస్తారు. రెక్కాడితే కానీ డొక్కాడని పేద కుటుంబం మాది ఊళ్లో పటేళ్ల కాడ జీతం చేస్తూ జీవనం కొనసాగించేవాడిని ఈ జీతం బతుకు ఎన్ని రోజులా అని బాధపడేటోన్ని గొర్రె కాపరి అయిన నేను గొర్రెలు కొనే స్తోమత లేక జీతం ఉండాల్సిన పరిస్థితి నెలకొంది దారిన పోయేటప్పుడు ఊర్లోని తోటి కులపోలు గుంపులు గుంపులుగా గొర్రెలను మేపుతుంటే చూసి నాకు లేకపాయ గొర్రెలు అని ఎంతో బాధపడే వాడిని నా కులవృత్తి అయిన గొర్రెలను మేపుకొని జీవనం సాగించాలని కల సహకారం కాకపోతదా అని ఎదురుచూస్తున్న సమయంలో తెలంగాణ సర్కారోలు గొర్రె కాపరులకు గొర్రెలను పంపిణీ చేస్తున్నారని ఉరి సర్పంచ్ చెప్పాడు నాకు కూడా గోర్లు వస్తాయని ఎంతో సంబర పడిపోయా ఊర్లో ఉన్న 20 మందిలో సగం మందికి మొదటి కిత్తాల గ్రామ చావడి వద్ద పెద్ద సార్లు చిట్టీలు తీసి గొర్రెల అందిస్తారని హుషారు అక్కడికి వెళ్లిన సార్లు చిట్టీలు తీయగా అందులో నా పేరు రాలేదు ఎంతో బాధతో కళ్ళల్లో నీళ్లు గిర్రకునా తిరిగాయి. తువాలతో తుడుచుకుంటూ ఉండగా పక్కనున్న తోటి కులపోలు గ్రామస్తులు బాధపడక పోచాలు మల్ల కి త్తల తప్పక వస్తాయని ఓదార్చారు. ఎంతో బాధపడుతూ అక్కడి నుంచి ఇంటికి వెళ్లి పోయాను మల్ల కిత గొర్రెలు ఎప్పుడు వస్తాయని రోజు సర్పంచ్ల ఉప సర్పంచ్లు ఇంటికి తిరిగి అడిగేటోడ్ని కొంతకాలానికి మల్ల కిత్త గొర్రెలు వచ్చాయని ఊరి సర్పంచ్ చెప్పి పంపిండు రేపు ఊర్లోకి అధికారులు వస్తుంద్రు వాళ్లతో గొర్రెలు కొనడానికి నువ్వు వెళ్లాలని చెప్పిండు ఆ మాట



వినగానే ఎంతో సంతోషం అనిపించింది ఊరి పొలిమేర కూడా దాటని నేను రోజులపాటు రైల్లో ఎటో దూరం తీసుకుపోయారు

అక్కడ గొర్రెల మందలను చూడగానే ఎంతో సంబరపడిపోయా నీకు ఇష్టం ఉన్న గొర్రెల నేరుకోమని సార్లు చెప్పగానే ఒక మగ గొర్రె 20 ఆడ గొర్రెలను పెద్ద పెద్ద వేరుకొని నా గొర్రెలని రంగుతో ఎరుకలు పెట్టుకున్నాను. తోటి కులపోల గొర్రెలతో కలిపి లారీలో ఊరికి తీసుకొచ్చాం వచ్చిన గొర్రెలను చూసి మా ఇంటిళ్ల పాలిట అందరూ సంతోషం పడ్డారు. ఉదయాన్నే లేచి జీతం ఉన్న పటేల్ ఇంటికెళ్లి పటేలా రేపటి నుంచి నేను పనికి రావడం లేదు సీఎం నాకు గొర్రెలు ఇచ్చాడు అంటూ నెత్తిన చుట్టుకున్న తువాలా దులుపుకుంటూ భుజాన వేసుకొని చెప్పి వచ్చేసా సర్కారోలు ఇచ్చిన గొర్రెలను వేపుకుంటూ ఏడాదికి రెండు ఈతలు ఈను తుండడంతో వాటిని అమ్ముకుంటూ వచ్చిన ఆదాయంతో కుటుంబంతో సహా దర్జాగా బతుకుతున్న మాలాంటి పేదోళ్లకు బతుకుల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్ సార్ మా పాలిట దేవుడుగా వేడుకుంటున్నాం ఆయనకు నా కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటాం.

# కవితను కలిసిన తెలంగాణ జాగృతి జిల్లా కో కన్వీనర్



## - లక్కపాక ప్రవీణ్

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 21(తీన్మార్ న్యూస్): పార్లమెంట్లో మహిళా బిల్లు ఆమోదం భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాట ఫలితమేనని భారత జాగృతి సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్ కుమార్ అన్నారు. మహిళా బిల్లు కోసం కృషిచేసిన ఎమ్మెల్సీ కవితను కుటుంబ సమేతంగా గురువారం హైదరాబాదులో కలిశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా కవితకు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. మహిళలకు 33% రిజర్వేషన్తో దేశానికే దిక్సూచిగా మహిళలు ఉంటారని అన్నారు. మహిళలకు ఇంతటి గౌరవాన్ని తెచ్చి గుర్తింపునిచ్చిన ఘనత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకే దక్కుతుందన్నారు. అలాగే సిపిఎస్ రద్దు త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్సీ కవితకు విజ్ఞప్తి చేశారు.

# వీడని గ్రహణం.. పూర్తికాని నిర్మాణం

ఆదిలాబాద్: కుంటాల మండలంలోని పెంచికల్పాడ్, లింబా(కె) గ్రామాల్లో 35 ఇళ్లనిర్మాణాలు నాలుగేళ్ల కిందట ప్రారంభించినా.. ఇంత వరకు పూర్తి చేయలేదు. ఇందులో కొన్ని నిర్మాణాలు పిల్లర్ల స్థాయిలోనే ఉండగా మరికొన్ని స్లాబ్ దశలో నిలిచిపోయాయి. బిల్లుల మంజూరులో జాప్యం కారణంగానే ఇక్కడ పనులు నిలిచి పోయాయని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు పర్యవేక్షించక పోవడంతో నిర్మాణ పనుల్లో గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. దిలావర్పూర్ మండల కేంద్రంలో 2018లో 30 ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించి రెండేళ్ల కిందట పూర్తిచేశారు. ఇక్కడ లబ్ధిదారుల సంఖ్య ఎక్కువగా ఉంది. అర్హులను ఎంపిక చేయడం లేదని వివిధ గ్రామసభల్లో ఆశావహులు అధికారులను నిలదీశారు. దీంతో ఇక్కడ ఇళ్ల నిర్మాణాలు నిర్మించినా పంపిణీ జరగక అలాగే ఉన్నాయి. సమస్యను తీర్చేందుకు మంత్రి ఇంద్రకరణ్రెడ్డి మరో 30 ఇళ్లను మంజూరు చేయడంతో ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయి. నూతనంగా నిర్మిస్తున్న రెండు పడక గదుల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో నిర్మించిన ఇళ్లకు ఇటీవల మరమ్మతులు చేపట్టారు.

# అధికారుల పొరపాటు.. అర్హులకు గ్రహపాటు!

కాగజ్నగర్ ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమకు ప్రభుత్వ ఆసరా అందుతుందన్న ఆనందం అంతలోనే ఆవిరైంది. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ మంజూరుకు నోచుకోకపోవడమే దీనికి కారణం. కొన్నేళ్లుగా మంజూరైన పింఛను అర్ధాంతరంగా ఆగిపోయింది. పలుమార్లు దరఖాస్తు చేసినప్పటికీ, సంబంధిత అధికారులు తమ పేర్లు ఆన్లైన్లో నమోదు చేయక పోవడంతోనే తమకు ఆసరా పింఛన్ల మంజూరు కావడం లేదని పలువురు అర్హులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛను పొందేందుకు వయసును 57 ఏళ్లకు తగ్గిస్తూ అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తూ గుర్తింపు కార్డులను అందజేశారు అధికారులు. కానీ జిల్లాలో చాలామందికి డబ్బులు విడుదల కావడం లేదు. ఆ సమస్య ఎలా పరిష్కరించుకోవాలో తెలియక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

# పాత పద్ధతిలోనే విద్యార్థులకు మెస్ కార్డ్స్ అందించాలి

**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వీసీ బిల్డింగ్ ముందు ధర్నా**

హన్మకొండ కేయు, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీలో అధికారులు మరో దొరల పాలనను కొనసాగిస్తున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మీశ్రీన్ సుల్తానా మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం రోజున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీసీ బిల్డింగ్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం పాలకుల తమ సొంత ప్రయోజనాల కోసం గత నెల ఆగస్టు 26 నుంచి షార్ట్ టర్మ్ హాలిడేస్ ఇచ్చి ఏదేచంగా తమకిష్టానుసారంగా వాటిని ఈనెల 18 వరకు పెంచారు అన్నారు సెలవులు ముగించుకొని వచ్చిన విద్యార్థులను పూర్తి మెస్ బిల్ బకాయిలను చెల్లించాలని చెల్లిస్తేనే మెస్ కార్డ్స్ రెన్యువల్ చేస్తామని యూనివర్సిటీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నుండి వివిధ ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్స్ ద్వారా రావాల్సిన మెస్ బిల్ ఫీజు రానందున యూనివర్సిటీ యాజమాన్యం ఆ బకాయి ఫీజులను విద్యార్థుల నుండి వసూలు చేసే దుర్మార్గమైన చర్యకు పాల్పడింది అన్నారు. విశ్వవిద్యాలయా అకాడమిక్ ఇయర్ కి అనుగుణంగా సరిపోయే బడ్జెట్ను ప్రభుత్వం నుండి తీసుకురావడంలో విఫలమైన యూనివర్సిటీ వీసీ రిజిస్టర్లు ఇప్పుడు ప్రభుత్వం నుండి విద్యార్థులకు అందని మెస్ బిల్లులను వాళ్ల నుండే దోచుకోవడం హేయమైన చర్య అలాగే గత అకాడమిక్ ఇయర్ తో పోల్చితే ఈ సంవత్సరం మెస్ కార్డ్ తీసుకోవడానికి డిపాజిట్ చెల్లించవలసిన రుసుమును రెగ్యులర్ కోర్సుల్లో నీ వికలాంగ విద్యార్థులకు 1060 ఉ




ంటే 6000 రూపాయలకు పెంచడం, ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 3060 ఉంటే ఎనిమిది వేల రూపాయలకు పెంచడం బిసి విద్యార్థులకు 6060 ఉంటే 8000 వేలు పెంచడం ఓసి అలాగే స్కాలర్షిప్ రాని ఎస్సీ ఎస్టీ, బిసి విద్యార్థులకు 6060 ఉంటే 12000 లకు పెంచడం, ఇదే తరహాలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ పిహెచ్డి, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి నాన్ స్కాలర్షిప్ విద్యార్థులకు 1060 నుండి 6000 లకు 6060 ఉంటే 8500 లకు పెంచారని 6560 నుండి 12500

50శాతం శాతానికి మించి పెంచడం విద్యార్థులను ఉన్నత విద్య నుండి దూరం చేయడానికి పన్నిన కుట్ర అని ఆరోపించారు. వెంటనే ఎలాంటి మెస్ బకాయి రుసుము లేకుండా విద్యార్థులందరికీ మెస్కాడ్ రెన్యువల్ చేయాలని అలాగే పెంచిన డిపాజిట్ ఫీజులను గత సంవత్సరం అకాడమిక్ ప్రకారం తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున యూనివర్సిటీలో పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ సహాయ కార్యదర్శి స్టాలిన్ వరుణ్ సందీప్ రాజకుమార్ ప్రవలిక అనూష విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డీన్స్ పారదర్శకతను తప్పు బట్టడం హాస్యాస్పదం

**- జేఏసీ ప్రకటనను ఖండిస్తూ ఆల్ డీన్స్ మరొక ప్రకటన విడుదల**

హన్మకొండ కేయు, సెప్టెంబర్ 21 (తీన్మార్ న్యూస్): గత కొద్ది రోజులుగా కాకతీయ విశ్వవిద్యాలయంలో క్యాటగిరి 2 పిహెచ్డి అడ్మిషన్లకు సంబంధించిన లొల్లిని దృష్టిలో ఉంచుకొని కాకతీయ విశ్వవిద్యాలయం ఆల్ డీన్స్ ఒక ప్రకటనను విడుదల చేయడం జరిగిందని, ఆ ప్రకటన సభ్య సమాజాన్ని దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా చేసినట్లు తెలుపుతూ గురువారం మరో ప్రకటన విడుదల చేశారు. డీన్స్ చేసిన ఆ ప్రకటనను అపహాస్యం చేస్తూ కేయు డీన్స్ పారదర్శకతను నిరూపించుకోవాలి అంటూ కాకతీయ యూనివర్సిటీ జేఏసి పేరున విడుదల చేసిన ప్రకటన హాస్యాస్పదంగా ఉందని వారు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. జేఏసి పేరున విడుదల చేసిన ప్రకటనను ఖండిస్తున్నట్లుగా తెలిపారు.

డీన్స్ విసి చేతిలో కీలుబొమ్మలు అంటూ చేసిన ఈ ప్రకటన సరైంది కాదని, క్యాటగిరి 2 పిహెచ్డి సీట్లలో ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులు




ఓపెన్ క్యాటగిరిలో 75శాతం సీట్లు పొందడమే డీన్స్ పారదర్శకతకు నిదర్శనమని పేర్కొన్నారు. అమాయకమైన విద్యార్థులు స్వార్థపరుల చేతిలో కీలుబొమ్మలుగా మారి తమ విలువైన కాలాన్ని వృర్థం చేసుకోకూడదు అని విన్నవిస్తున్నామన్నారు. తల్లి లాంటి విశ్వ విద్యాలయం గౌరవాన్ని కాపాడాలని ఈ సందర్భంగా కోరుతు న్నామని తెలుపుతూ కాకతీయ యూనివర్సిటీ ఆల్ డీన్స్ గురువారం ఒక ప్రకటనను విడుదల చేశారు.

# పారిశుధ్య నిర్వహణకు పక్కా ప్రణాళిక




నిర్మల్, : నిర్మల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో శానిటేషన్ పనులపై కలెక్టర్ ప్రత్యేక దష్టి సారిస్తున్నారు. ఇప్పటికే నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల కమిషనర్లతో సమీక్ష జరిపి యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ఇక నుంచి శానిటేషన్ సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు సార్లు బయోమెట్రిక్ హాజరును తీసుకోనున్నారు. బయోమెట్రిక్తో హాజరు విధానం గాడిన పడే అవకాశం ఉందంటున్నారు. దీంతో పాటు చెత్త సేకరించే వాహనాలన్నింటికీ జియో ట్యాగింగ్ను ఏర్పాటు చేయనున్నారు. ప్రతీ వాహనానికి జీపీఎస్ పరికరం అమర్చి, ఆ వాహనం ఏ ప్రాంతం నుంచి చెత్తను సేకరిస్తున్నదనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోనున్నారు. చెత్త సేకరణకు సంబంధించి సరైన వేళలు పాటించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు మున్సిపల్ కార్యాలయాల్లో సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులు నిర్వహించడం, సమయ పాలన పాటించకపోవడం రివాజుగా మారింది. ఈ విషయంపై కూడా కలెక్టర్ దృష్టి సారించి ఆయా కార్యాలయాల్లోని అన్ని సెక్షన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సీసీ కెమెరాలను కలెక్టరేట్కు అనుసంధానం చేసి అక్కడి నుంచే పర్యవేక్షించనున్నారు. పారిశుధ్య సిబ్బంది ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సూపర్వైజర్లతో మిలాఖత్ అవుతున్న కొంత మంది సిబ్బంది తమ విధులకు దుమ్మా కొట్టి ప్రైవేటు దందాలు కూడా చేస్తున్నట్లు ఫిర్యాదులున్నాయి. విధులకు హాజరు కాకున్నా మరుసటి రోజు రిజిస్టర్లలో సంతకాలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు కలెక్టర్ రోజుకు రెండు సార్లు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తెరపైకి తెచ్చారు. దీంతో నిర్మల్ మున్సిపల్ కార్యాలయం వద్ద యుద్ధ ప్రాతిపదికన బయోమెట్రిక్ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. చెత్త సేకరించే వాహనాల్లో కొన్నింటికి జియోట్యాగింగ్ కూడా పూర్తయింది. మిగతా మున్సిపాలిటీల్లో కూడా త్వరలోనే బయోమెట్రిక్, జియోట్యాగింగ్ అమలుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల పరిధిలోని 80 చెత్త సేకరణ వాహనాలకు జీపీఎస్ పరికరాలు అమర్చనున్నారు. ఖానాపూర్లో 10, భైంసాలో 29, నిర్మల్లో 41 వాహనాలకు జియోట్యాగింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఖానాపూర్ మున్సిపాలిటీలో 35మంది, భైంసా మున్సిపాలిటీలో 91మంది, నిర్మల్ మున్సిపాలిటీలో 242మంది పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వీరందరికీ బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నారు. ఇలా చెత్త సేకరణ వాహనాలకు జియోట్యాగింగ్, పారిశుధ్య సిబ్బందికి బయోమెట్రిక్ హాజరుతో ఇకపై మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణను మరింత పకడ్బందీగా చేపట్టనున్నారు. నిర్మల్, భైంసా మున్సిపాలిటీల పరిధిలో కలెక్టర్ ఆదేశాల మేరకు పారిశుధ్య సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ సంపత్కుమార్ తెలిపారు. చెత్త సేకరణ వాహనాలకు జియోట్యాగింగ్ పరికరాలను బిగిస్తున్నామని పేర్కొన్నారు. దీంతో ప్రతిరోజూ చెత్త వాహనాలు ఏయే రూట్లలో, కాలనీల్లో చెత్తను సేకరించాయి అనే విషయాలను ఆన్లైన్ ద్వారా మానిటరింగ్ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని అన్ని విభాగాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వివరించారు. ఉద్యోగుల హాజరుతో పాటు పనితీరును తెలుసుకునేందుకు వీలుగా సీసీ కెమెరాలను కలెక్టరేట్తో అనుసంధానించినట్లు తెలిపారు.

# వెంటాడుతున్న క్షయ మహమ్మారి

పెద్దపల్లి :జిల్లాలో క్షయ వ్యాధి చావకింద నీరులా విస్తరిస్తోంది. వాతావరణంలో మార్పులు, ఇతర కారణాలతో రోజు రోజుకు బాధితుల సంఖ్య పెరుగుతోంది. పిల్లల నుంచి వృద్ధుల వరకు సోకుతోంది. ముఖ్యంగా చిన్నారుల్లో అధికంగా లక్షణాలు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రణ చర్యలు చేపట్టినప్పటికీ క్షయ మహమ్మారి సమూలంగా అంతం కావడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత నిర్ధారణ పరీక్షలు, మందులు పంపిణీ చేస్తున్నారు. వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.500 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. జిల్లాలో 3 శాతం బాధితులు ఉన్నట్లు వైద్య శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. చాలా మంది ప్రైవేటులో చికిత్స తీసుకోవడంతో రెట్టింపు స్థాయిలో ఉంటుందని అంచనా. వ్యాధి నియంత్రణ కార్యక్రమాలు చేసేందుకు సమాయత్తమ వుతున్నారు. దీర్ఘకాలిక రోగుల్లో ప్రధానమైన క్షయ వ్యాధి నిర్మూలించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక తీసుకుంటుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అత్యధిక, అత్యల్ప కేసులు నమోదు ప్రాంతాల్లో నెలకు ఎనిమిది చోట్ల శిబిరాలు నిర్వహిస్తున్నారు.

25 మంది అనుమానితుల నమూనాలు సేకరించి పెద్దపల్లి, మంథని,



గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్ధారణ పరీక్ష చేస్తున్నారు. అయితే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లేందుకు చాలా మంది వెనకాడతున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని రోగులు గోప్యత పాటిస్తున్నారు. ప్రైవేటు వెళ్లేందుకు మొగ్గుచూపుతున్నారు. జిల్లాలో బొగ్గు గనులు, విద్యుత్తుత్పత్తి కేంద్రాలు, రైసుమిల్లులు, ఇటుక బట్టీలు ఇతర పరిశ్రమలు కారణంగా కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నారు. నెలకు సగటునా వందకు పైనే ఏడాదికి 1200 కేసులు నమోదుకానుండగా ఇది రెట్టింపు స్థాయిలో ఉండనుంది. 15 ఏళ్లలోపు చిన్నారులు కూడా మహమ్మారి పీడిస్తోంది. ప్రజల్లో చైతన్యం చేసినప్పటికీ తగ్గుముఖం పట్టడం లేదు.

# రాజ్యాధికారం కావాలంటే రాజకీయం చేయాల్సిందే

- ప్రత్యక్ష రాజకీయంలో పాల్గొన్న కులాలకు గౌరవం దక్కుతున్నది
- కేవలం ఓటర్లుగా మిగిలిపోతున్న బహుజన వర్గాలు
- గుర్తింపుకు నోచని బానిసలుగా మిగిలిపోతున్నారు
- రాజ్యాధికారంకై సోయి లేని బీసీ వర్గాలు అంబేద్కర్ హెచ్చరికతోనైనా మారాలి

భాష వినియోగంలో లేకుంటే జాతులు అంతరి స్తాయి. అదే సందర్భంలో ఆయా జాతులు కూడా రాజ్యాధికారానికి దూరంగా ఉంటే భాష జాతులు కాలగర్భంలో కలిసిపోతాయి అధికారం అనేదానికి అంత మహత్తు ఉన్నది. పోరాడి నీ భాషను జాతిని నిలబెట్టుకుంటావా?లేదా? నిర్లక్ష్యంగా, పేలవంగా, బాధ్యతారాహిత్యం గా, అధికారకాంక్ష లేకుండా జీవిస్తే నీ మనుగడు ప్రశ్నార్థకమే. ఇది కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే సంబంధం కాదు ప్రపంచంలోని మానవాళి క్రమంగా తన నిర్లక్ష్యం, ఇతర జాతుల యొక్క దోపిడీ,పీడన కారణంగా అస్తిత్వాలను కోల్పోయిన విషయం మనందరికీ తెలిసినదే. 565 సంస్థానాలున్న భారత ఖండాన్ని క్రమక్రమంగా పెకలించి కబళించిన ఆంగ్లేయుల పాలన మన అనుభవం లోనిదే కదా ? ఇంత జరుగుతున్నా భారత దేశంలో బీసీ వర్గాలకు రాజ్యాధికారం పట్ల తపన, ఆరాటం, కాంక్ష ఎందుకు లేఓ అర్థం కాదు. కేవలం బీహార్ ఉత్తరప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలలో మినహాయిస్తే మిగతా చాలా రాష్ట్రాలలో బీసీలు రాజ్యాధికారానికి దూరంగానే ఉండిపోయినారు. ఎవరైనా రాజ్యాధికారం కావాలనుకున్నప్పుడు రాజకీయాలలోకి రావాలి ప్రజా సంబంధాలు పెంపొందించుకోవాలి. కానీ ప్రస్తుతం ఉన్న రాజకీయాలలో ప్రలోభాలు వాగ్దానాలు ప్రదర్శించి తమ కులాధిపత్యం, ధనాది పత్యం ప్రదర్శించడం ద్వారా కొన్ని ఆధిపత్య కులాలు మాత్రమే ఈ దేశంలో అనాదిగా రాజ్యమేలుతున్నాయి. అంతెందుకు ఉద్యోగి వర్గంలో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు దక్కుతున్న వాటా అత్యల్పం అని చెప్పక తప్పదు.

ఈ వివక్షతను ఖండించాలి ఉత్పత్తి కులాలయినటువంటి ముఖ్యంగా బీసీ వర్గాలు ఈ దేశ సంపదను సృష్టిస్తూ రాజ్యాధికారంలో ఉన్న ఉన్నత వర్గాలకు అక్రమంగా అప్పనంగా కట్టబెడుతూ తాము మాత్రం చీకట్లో మగ్గుతున్న విషయాన్ని ఇంకెన్నడు గ్రహిస్తారో అర్థం కావడం లేదు. "నీవు ప్రశ్నించకుండా నీ దుస్థితి గురించి అయ్యో పాపం అనేవాళ్లు ఈ లోకంలో ఉండరు జాగ్రత్త. సానుభూతి కోసం, గుర్తింపు కోసం, నీ మంచితనం అమాయకత్వం నిన్ను నిలువునా దహించి వేస్తుంది. పోరాటమే మార్గం, అధికార కాంక్ష సర్వస్వం, రాజకీయ అధికారం కోసం ఉప్పెనలా ఎగిసిపడి బహుజనుల మద్దతుతో దోపిడీ వర్గాల నుండి రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవాలి. అందుకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ దేశవ్యాప్తంగా కూడా సమయం ఆసన్నమైనది ఆదమరిచి నీవుంటే నీ మీదనే సారీ చేసే ప్రమాదం ఉన్నది. ఎంతసేపు బీసీ సంఘాల సమావేశాల పేరుతో ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు నటిస్తున్నప్పటికీ మన వాదన భావజాలము ప్రజల వద్దకు చేరడం లేదు అనేది అందరము గ్రహించాలి. మన ఓట్లు మనమే వేసుకునే పరిస్థితి లేనటువంటి దయనీయ స్థితి నుండి బయటపడాలి. అధికార పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు బీసీ వర్గాలకు టికెట్ ఇవ్వకపోయినా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి 60 శాతం ఉన్న మన బీసీ వర్గాల తడాఖా చూపించి అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందినటువంటి సభ్యులను ఓడించి నూతన ఒరవడిలో స్వతంత్ర అభ్యర్థుల ప్రభుత్వాన్ని ఏర్పరచాలి.

**లోపం ఎక్కడుంది..?**

భారతదేశంలోని బీసీ ఉద్యమ కార్యక్రమాలు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న విషయాన్ని అంగీకరించక తప్పదు. ప్రధానంగా రాజకీయాలలో పార్టీల వారీగా అభ్యర్థులు సమీకరించబడి పోటీ చేయడం, కార్యక్రమాలలో పాల్గొనడం, ఎన్నికల్లో ప్రచారం చేయడం అనేది ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమం బీసీ వర్గాలకు సంబంధించి ప్రత్యేకమైనటువంటి రాజకీయ పార్టీ లేకపోవడం వలన బీసీ వర్గాలు అనేక రాజకీయ పార్టీలలో శ్రేణులుగా రెండవ శ్రేణి కార్యకర్తలుగా మిగిలిపోయి ఆయా పార్టీలకు వంత పాడే బానిస స్థితిలో మిగిలిపోయిన విషయాన్ని సమాజము బీసీ నాయకత్వం కచ్చితంగా గుర్తించాలి. ఆయా రాజకీయ పార్టీలలో జెండాలు మోసే, సేవ చేసే దౌర్భాగ్య పరిస్థితి నుండి బయటపడే విధంగా బీసీ సంఘాలు రెచ్చగొట్టి బాధ్యతలు గుర్తింపు చేసి అందుకు ప్రత్యామ్నాయంగా ఉమ్మడి వ్యవస్థగా బీసీలకు ప్రత్యేక పార్టీని ఏర్పాటు చేయడం ద్వారా మాత్రమే బీసీ వర్గాలను ఒక తాటికి తేవడానికి సిద్ధాంత పరంగా కొంత అవకాశం ఉంటుంది. బహుజనులకు సంబంధించి ఇప్పటికీ బీఎస్పీ పార్టీ కొనసాగుతున్నప్పటికీ దానిపట్ల సానుకూల దృక్పథం బీసీలకు లేకపోవడం, బీసీల మీద మిగతా రాజకీయ పార్టీల ఒత్తిడి ఎక్కువ కావడం వలన అనివార్యమైన పరిస్థితులలో బీసీలను ఒకటి చేయడానికి ప్రత్యామ్నాయ వ్యవస్థగా రాజకీయ పార్టీని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. ఇటీవల బీసీ రాజ్యాధికార సమితి ఒక ప్రకటనలో అవకాశమున్న చోట కచ్చితంగా పోటీ చేస్తామని ప్రకటించినప్పటికీ పార్టీ పేరునా ఆ కార్యక్రమం కొనసాగినట్లయితే మరింత బలవంతంగా ఉంటుంది. భిన్నత్వంలో ఏకత్వం లాగా రాష్ట్రంలోనూ దేశంలోనూ ఉన్నటువంటి బీసీ సంక్షేమ సంఘాలన్నీ కూడా ఉమ్మడి వేదికను తయారు చేసుకోవడంతో పాటు ప్రత్యేక రాజకీయ పార్టీని ఏర్పాటు చేసినట్లయితే తమకు ఆత్మగౌరవము, గుర్తింపు, హోదా, రాజకీయ అధికారము, స్థానము దక్కుతుంది అనే ఉద్దేశంతో వివిధ రాజకీయ పార్టీలలో అవమానాలకు గురైనటువంటి వాళ్ళందరూ కూడా వచ్చి చేరే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాగే కొన్ని ప్రాంతాలలో కొన్ని వర్గాలకు సంబంధించిన జనాభా ఎక్కువ ఉన్నటువంటి సందర్భంలో అక్కడ ఆయా సామాజిక వర్గాల కు టికెట్ ఇవ్వడం ద్వారా ఉమ్మడిగా అందరం కలిసి గెలిపించుకోవడానికి ఆస్కారం ఉంది. ఉదాహరణకు సిరిసిల్లలో 80 శాతం పద్మశాలి కులస్తులు ఉన్నందున అక్కడ పద్మశాలి కులానికి చెందిన అభ్యర్థికి టికెట్ ఇవ్వడం ద్వారా ప్రభుత్వమే దిగివచ్చినా, అధికార బలాలను కదిలించినా మన శక్తి ముందు అందరూ ఓడిపోవాల్సిందే. ఆ ధైర్యాన్ని మనలో మనం నింపుకోలేకపోతున్నాం ఇంకా బానిస మనస్తత్వంతోనే ఊగిసలాడుతున్నాం. ఇప్పటికీ గమ్మత్తయిన విషయం ఏమిటంటే బీసీ సంఘాల మధ్యన బీసీ కులాల మధ్యన కుమ్ములాటలు, కొట్లాటలు జరుగుతూ ఉంటే అగ్రవర్ణాలు చూసి సంబరపడి మన అనైక్యతను మరింత దెబ్బ చేసే విధంగా వ్యవహరిస్తున్న కారణంగా మనం అనాదిగా పరిపాలనకు దూరమై బానిసలుగా బ్రతుకుతున్నాం. అర్థం కాని విషయం 75 సంవత్సరాల తర్వాత కూడా మన ఓట్లను మన అభ్యర్థులకు వేసుకోవడానికి సిద్ధంగా లేమంటే ఎంత బానిస మనస్తత్వాన్ని నర నరానా నింపుకున్నామో మనం అర్థం చేసుకోవచ్చు. తలవంచి సాష్టాంగ నమస్కారం చేసి, పాలాభిషేకాలు చేస్తూ బానిసలుగా బతకడానికి ఇంకెంతకాలం సిద్ధంగా ఉంటావు బీసీ మిత్రమా! లే లేచి కదలిరా !నీ పౌరుషాన్ని రగిలించు ప్రతి బీసీ ఒక అభ్యర్థిగా ప్రతి కార్యకర్త రాజ్యాధికారం వైపు పరిగెత్తే పోరాట వీరునిగా సిద్ధమైన నాడు మన ముందు ఏ శక్తి నిలువలేదు. మనకు ఉత్పత్తి శక్తి ఉన్నది, మేధస్సు ఉన్నది, విచక్షణా జ్ఞానం ఉంది, విశ్లేషణ పరిజ్ఞానం ఉంది, నిజాయితీ ఉంది, తపన ఆరాట అన్వేషణ ఉంది. ఇక ఇంతకంటే రాజకీయ నాయకునికి పాలనా దక్షునికి ఏం లక్షణాలు కావాలి? ప్రస్తుతం రాజకీయంలో కొనసాగుతున్నటువంటి ఆధిపత్య కులాలకు భూములు సంపద గర్వం అహంకారం కండబలం, గణ బలం మాత్రమే ఉన్నాయి. కావలసింది మనకు ఒక్కటే పోరాట స్ఫూర్తిని రగిలించి యుద్ధభూమిలో ఎంతటి త్యాగానికైనా సిద్ధపడతాం. అవసరమైతే ఓడిపోయినా ఫర్లేదు కానీ నా అస్తిత్వాన్ని చాటుకుంటా అని చెప్పగలిగిన నాడు బీసీల సమస్యలు పరిష్కారమవుతాయి. బహుజన ఉద్యమం విజయవంతం అవుతుంది అంతిమంగా బహుజన రాజ్యం వైపు అడుగులు పడతాయి. బీసీ సంక్షేమ సంఘాలు కూడా వెంటనే ఒక నిర్ణయం తీసుకొని రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి అన్ని పార్టీల్లోని బీసీ వర్గాలను ఆహ్వానించి సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎంపిక చేయడంతో పాటు శిక్షణ అధ్యయన తరగతులను ఏర్పాటు చేసి భావజాల వ్యాప్తి ఆత్మస్థైర్యాన్ని నింపి రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ప్రయోగాత్మకంగా విజయవంతం అయితే తర్వాత దేశ వ్యాప్త ఉద్యమానికి మన పోరాటం మన ప్రయత్నమే నాంది అవుతుంది.

రాజ్యాధికారానికి దూరంగా ఇప్పటికే 75 ఏళ్లు గడిచిపోయిన ఇలాగే కొనసాగితే అనేక బీసీ వర్గాలు జాతులు కనుమరుగయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. అదే సందర్భంలో అంబేద్కర్ ప్రకారంపోరాడి యజమానిగా నిలబడతావా ? లేకపోతే అచేతనంగా మిగిలిపోయి బానిసవ మిగిలిపోతావా? తేల్చుకోమని చేసిన హెచ్చరిక ఇప్పటికీ బీసీ వర్గాలకు కనువిప్పు కాకపోతే ఎలా? ఎస్సీ ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యం కారణంగా వారి వాటా వారికి దక్కుతున్నది కానీ రాజ్యాంగబద్ధంగా మనకు అలాంటి అవకాశం లేకపోవడం అగ్రవర్ణ నాయకత్వంలోని అన్ని రాజకీయ పార్టీలు కూడా వాళ్ల వర్గాలకే టికెట్ ఇస్తున్న కారణంగా మనకు జరుగుతున్న రాజ్యాంగ ద్రోహాన్ని బట్ట బయలు చేసి అదును చూసి దాడి చేస్తే తప్ప ఈఆధిపత్య కులాలు మనల అధికారానికి చేరువకానియవు.



ముత్యాల రమేష్ స్వేరో, జర్నలిస్టు, యాదాద్రి భువనగిరి జిల్లా

## ప్రత్యామ్నాయం.. నిధుల్లేక నిరుత్సాహం

# అసంపూర్తిగా విద్యుత్తు దహన వాటికలు

చిత్తూరు: 2019లో 14వ ఆర్థిక సంఘం నిధులతో రూ.1.80 కోట్లతో పనులు చేపట్టగా ఇప్పటికీ గోడల నిర్మాణమే పూర్తయింది. పైకప్పు నిర్మించాల్సి ఉంది. ఇదే పని చేపట్టడానికి మరో రూ.80 లక్షలతో కొంతకాలం క్రితం 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతిపాదనలు పెట్టారు. పనులు ఎప్పుడు పున: ప్రారంభమవుతాయి? ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో తెలియని పరిస్థితి. అడుగు భూమి కోసం అన్నదమ్ముల మధ్య అనుబంధాలు తెగుతున్నాయి.. మనిషి చనిపోయిన తర్వాత పూడ్చటానికి ఆరు అడుగుల నేల లేక కుటుంబసభ్యులు, ఆత్మీయులు ఇబ్బందులు పడుతున్న తరుణమిది.. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే నగరాలు, పట్టణాల్లో శ్మశానాల సమస్య తీవ్రంగా ఉంది.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధి విస్తరిస్తుండటం, జనాభా పెరుగుతుండటంతో శ్మశానాలూ అన్యాక్రాంతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వృద్ధాప్యం, అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి ఎవరైనా మరణిస్తే మరుభూమిలో స్థలం లేక అవస్థలు పడుతున్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని నగరాలు, పట్టణాల్లోని శ్మశాన వాటికలు సమస్యలకు నిలయంగా మారాయి. నీళ్లు, రహదారి సౌకర్యం లేక లేక మృతుల కుటుంబీకులు, బంధువులు ఇబ్బందులు పడుతున్నారు. భూములకు విలువ పెరగడంతో చాలాచోట్ల ఆక్రమణలకు గురయ్యాయి. చిత్తూరు నగరంలో సుమారు 20 వరకు శ్మశాన వాటికలు ఉండగా అధిక శాతం ప్రాంతాల్లో కనీస సదుపాయాలు కరవయ్యాయి. ఈక్రమంలోనే చిత్తూరు నగరంలోని కైలాసపురంలో మూడేళ్ల క్రితం విద్యుత్తు దహన వాటిక పనులు మొదలుకాగా ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. 14వ ఆర్థిక సంఘం నిధులు వెనక్కు పోవడంతో తాజాగా 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతిపాదనలు పెట్టినా.. పనులు ప్రారంభం కాలేదు. ఇది పూర్తయితే కొంతమేర కాలుష్యం కూడా తగ్గుముఖం పడుతుంది. పుంగనూరు, పలమనేరు, నగరి పురపాలికల్లోనైతే ప్రతిపాదనలు కూడా లేవు. కుప్పంలోనూ ఇదే పరిస్థితి. శ్రీకాళహస్తి పురపాలికలో రూ.2 కోట్లతో విద్యుత్తు దహన వాటిక నిర్మించాలని నిర్ణయించగా పనులు



నెమ్మదిగా జరుగుతున్నాయి. ప్రస్తుతం సంబంధిత యంత్రాన్ని బిగించే పని మిగిలి ఉంది. మంత్రి రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరి నియోజకవర్గం పుత్తూరులో గుత్తేదారుకు బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు నిలిపేశారు. తిరిగి ఎప్పుడు చేపడతారన్నది ప్రశ్నార్థకంగా మారింది. తిరుపతిలో 9 శ్మశాన వాటికలు ఉన్నాయి. అందులో హరిశ్చంద్ర శ్మశాన వాటికను రూ.90 లక్షలతో ఆధునికీకరించారు. బాలాజీ కాలనీలో శ్మశానాన్ని తుడా, కార్పొరేషన్ సంయుక్తంగా అభివృద్ధి చేయాలని తలచి పనులకు శంకుస్థాపన జరిగి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. లక్ష్మీపురం సర్కిల్‌లోని శ్మశాన వాటికను 15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి చేయాలని పులుమార్లు టెండర్లు ఆహ్వానించినా గుత్తేదారులు ముందుకురాలేదు. ఇటీవల కౌన్సిల్ సమావేశంలో చర్చించి మధ్యేమార్గంగా గుత్తేదారులకు పనులు అప్పగించారు. ప్రస్తుతానికి ప్రహరీనే నిర్మించారు. శ్మశానాల్లో స్థల సమస్యలు అధిగమించేందుకు ప్రభుత్వం విద్యుత్తు దహన వాటికల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వివిధ పథకాల కింద పనులు ప్రారంభించినా బిల్లులు రాక గుత్తేదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా వీటిని మధ్యలోనే వదిలేస్తున్నారు. మరికొన్ని పురపాలికల్లో ప్రతిపాదనలు కూడా లేవు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరిస్తే నగర, పట్టణ వాసులకు

# మూడేళ్లైనా.. పునాదులకే పరిమితం

ముదిగుబ్బ, : శ్రీసత్యసాయి జిల్లాలో ప్రాథమిక ఆసుపత్రి భవన నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు41, పట్టణ ఆరోగ్య కేంద్రాలు 18, కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లు 7, ఏరియా ఆసుపత్రులు 2 ఉన్నాయి. వీటిలో చాలావరకు భవనాలు శిథిలావస్థకు చేరాయి. వర్షాలకు కారుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని తెదేపా ప్రభుత్వ హయాంలోనే నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారు. ధర్మవరం, పుట్టపర్తి, కదిరి, పెనుకొండ నియోజకవర్గాల్లో ఆరు నూతన భవనాల నిర్మాణం, రెండు పీహెచ్‌సీలకు మరమ్మతులు చేపట్టారు. ఈ క్రమంలో ప్రభుత్వం మారడం, బిల్లులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారులు చేతులెత్తేశారు. మరోవైపు పాత భవనాల పెచ్చులు ఊడిపడటం, వర్షాలకు గదులు కారడం, పడకల కొరత, ఇరుకు గదులతో రోగులకు అవస్థలు తప్పడంలేదు. కొత్త భవనాలు మూడేళ్లయినా పునాది దశలోనే ఉన్నాయి. సోమందేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం మరమ్మతుకు రెండేళ్ల కిందట నాడు – నేడు కార్యక్రమం కింద రూ.44 లక్షలు కేటాయించారు. పైకప్పు మరమ్మతులు, సీసీ రోడ్డు, విద్యుత్తు పనులు పూర్తి చేశారు. వీటికి సంబంధించి బిల్లులు అందకపోవడంతో గతేడాది సెప్టెంబరులో గుత్తేదారు పనులను నిలిపివేశారు. ఫ్లోరింగ్, ఆర్చ్ నిర్మాణం, ల్యాబ్, మరుగుదొడ్ల మరమ్మతులు, రంగులు వేయాల్సి ఉంది.



ఆసుపత్రిలో రోజుకు ఓపీ సంఖ్య 120 నుంచి 150 ఉంటోంది. అరకొర మరమ్మతుల కారణంగా గోడలన్నీ అపరిశుభ్రంగా మారాయి. కనీస సౌకర్యాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. రొద్దం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, మాత్రలు ఇచ్చే గది మినహా మిగిలినవన్నీ వర్షానికి కారుతున్నాయి. దీంతో 2019లో నూతన భవన నిర్మాణానికి రూ.1.88 కోట్లు మంజూరు చేశారు. గుత్తేదారులు పునాది నిర్మించి వదిలేయడంతో వారిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారు.

## 'గడపగడపకూ'లో సమస్యలన్నీ

# పరిష్కరిస్తాం :ఎమ్మెల్యే కుందురు



మార్కాపురం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలోని 14వ వార్డులో 7వ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ సమస్యలు తెలుసుకునేందుకు మీ ఇంటి వద్దకు రావడం జరుగతోందన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలతో పాటు మీకు అర్హత ఉండీ సంక్షేమం అందకపోయినా చెప్పవచ్చున్నారు. సంక్షేమం రాని వారికి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. వార్డుల్లో నీటి సమస్య లేకుండా పనిచేశామన్నారు. రహదారులు, మురుగు కాలువలు ఒక్కొక్కటిగా నిర్మాణం చేపడుతున్నామ న్నారు. ఇటీవల నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు మద్దతు ధర చట్టం చేయాలి

తెనాలి : పంటలకు కనీస మద్దతు ధర కల్పించేలా పార్లమెంట్‌లో చట్టం చేయాలని, ఇందు కోసం చేసే పోరాటాల్లో అన్ని పార్టీలూ కలిసి రావాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అన్నారు.రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి అధ్యక్షతన అఖిలపక్ష రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ చైనా, అమెరికా, జపాన్ వంటి పలు దేశాలు రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. అయితే ఇండియాలో పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందన్నారు. మరోవైపు కార్పొరేట్లకు రూ.11 లక్షల కోట్లు రుణమాఫీ చేసిన కేంద్రం, రూ.4 లక్షల కోట్ల రైతుల రుణమాఫీకి సిద్ధమవడం లేదని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకపోవటంతో రైతుల నష్టాల పెరిగి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, అనేక మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కేరళ తరహాలో రుణ విమోచన చట్టం పార్లమెంట్‌లో ఆమోదానికి ఢిల్లీ రైతు ఉద్యమం స్ఫూర్తితో సిద్ధం కావాలని, దీనికి అన్ని పార్టీలూ మద్దతివ్వాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జొన్నా శివశంకరరావు, కంచుమాటి అజరుకుమార్ మాట్లాడుతూ రైతు సమస్యలపై చర్చించేందుకు ఈనెల 19న గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో తూకం,



తేమ పరిశీలించే పరికరాలు, పంట కొనుగోలుకు గోతాలు సమకూర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు కూలీ సంఘం నాయకులు బి.సాంబశివరావు, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు ఎ.భాస్కరరావు, సిపిఐ నాయకులు బి.కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఎం.చిట్టిబాబు, పి.శివకుమార్, టిడిపి నాయకులు ఎం.రామరాజు, టి.శ్రీనివాసరావు మాట్లాడారు. రైతు సంఘం నాయకులు వి.సాంబశివరావు, కెవి సత్యనారాయణ, కె.వెంకటేశ్వరరావు, టి.బ్రహ్మేశ్వరరావు, అమ్మిరెడ్డి, ఎం.సాంబశివరావు, టి.వెంకటేశ్వర్లు, బాలస్వామి, కె.తారకేశ్వరరావు పాల్గొన్నారు. క్వింటాళ్ ధాన్యానికి రూ.3 వేలు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని సమావేశం ఆమోదించగా 21 మందితో డెల్టా రైతుల ఐక్య కార్యాచరణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సౌర విద్యుత్తు కొండ దిగేనా ..?



విజయనగరం :విజయనగరం నగరపాలక సంస్థ అవసరాల కోసం ద్వారపూడి వద్ద ఏర్పాటు చేసిన ఒక మెగావాట్ సౌర విద్యుత్తు ప్లాంటు పునర్వినియోగంలోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. రూ.4.64 కోట్లతో ఐదు ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్లాంటును 2017 జులై 9న అప్పటి కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు ప్రారంభించారు. అప్పట్లో విజయనగరం పురపాలక సంఘంగా ఉండేది. దీని ఏర్పాటుకు అయిన ఖర్చు నాలుగు నుంచి ఐదేళ్లలో తిరిగి వచ్చేలా రూపొందించారు. నిర్వహణ బాధ్యతలను హైదరాబాద్‌కు చెందిన సావిత్రి సోలార్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించారు.

# సర్కారు బడుల్లో సౌర వెలుగులు

## నిర్మల్ జిల్లాలో 31పాఠశాలల ఎంపిక
## సోలార్ ప్యానెల్ ద్వారా విద్యుదుత్పత్తి
## 'మన ఊరు-మన బడి'లో భాగంగా ఏర్పాటు



నిర్మల్: రాష్ట్ర ప్రభుత్వం సర్కారు బడుల్లో సౌర విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకురానున్నది. 'మన ఊరు-మన బడి' కార్యక్ర మంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం.. తాజాగా ఎంపిక చేసిన పాఠశాలల్లో సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించనున్నది. దీంతో పాఠశాలలపై కరెంట్ బిల్లులు చెల్లించే భారం తొలగనున్నది. పాఠశాలల విద్యుత్ అవసరాలు తీరగా.. అదనంగా సౌర విద్యుత్ ఉత్పత్తి అయితే, దానిని విద్యుత్ సంస్థలకు విక్రయించే అవకాశం ఉంటుంది. నెట్ మీటరింగ్ విధానం ద్వారా ఇది సాధ్యమవుతుందని చెబుతున్నారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 19 మండలాల పరిధిలో 117 ఉన్నత పాఠశాలలున్నాయి. ప్రస్తుతం 16 మండలాల్లోని 31 పాఠశాలలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. మిగతా పాఠశాలల్లో త్వరలోనే సౌర విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు సంబంధించిన సర్వే పనులు కొనసాగుతున్నాయి. సర్వే అనంతరం ఆయా పాఠశాలలపై సౌర విద్యుత్ పలకలు, ఇతర పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. అనంతరం నెట్ మీటర్లను బిగించి నేరుగా ట్రాన్స్‌కో గ్రిడ్‌కు అనుసంధానిస్తారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 31 ప్రభుత్వ పాఠశాలల్లో రెండు నుంచి నాలుగు కిలో వాట్ల సౌరవిద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తితో పాఠశాల విద్యుత్ అవసరాలు తీరగా, మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్ ద్వారా అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను రికార్డు చేసి విక్రయించే సదుపాయం కలుగనున్నది. నిర్మల్ జిల్లాలోని 31 ప్రభుత్వ పాఠశాలల్లో సౌర విద్యుత్ కాంతులు విరజిమ్మనున్నాయి. బాసర మండల కేంద్రంలో రెండు, భైంసా మండలంలోని దేగాంతో పాటు భైంసా పట్టణంలోని వార్డు నం.4, 14, 17లలో ఉన్న పాఠశాలల్లో ఈ సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయబోతున్నారు. దిలావర్‌పూర్‌లో ఒకటి, కడెం మండలంలోని లింగాపూర్, ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్, ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్‌లో ఉన్న ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు కుభీర్ పాఠశాల, కుంటాల మండలంలోని లింబా(కే), లక్ష్మణచాంద మండలంలోని వడ్యాల్, లక్ష్మణచాంద, లోకేశ్వరం, మామడ మండలంలోని కొరిటికల్, పొన్కల్, మామడ పాఠశాలల్లో ఈ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ముథోల్ మండలంలోని ఎడ్‌బిడ్, ముథోల్, నర్సాపూర్ (జీ) మండల కేంద్రంలో ఉన్న పాఠశాలతో పాటు నిర్మల్ పట్టణంలోని వార్డు నం.14, 18, 29లోని పాఠశాలల్లో, 24వ వార్డులో ఉన్న రెండు పాఠశాలల్లోనూ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి, పొన్కూర్, సోన్ మండలంలోని న్యూ వెల్మల్, సోన్, తానూర్ మండలంలోని భోసి, తానూర్ పాఠశాలలను ఎంపిక చేశారు. ఆయా పాఠశాలల పైకప్పు సువిశాలంగా ఉండడంతో సోలార్ విద్యుత్ పలకల ఏర్పాటుకు ఎంతో అనుకూలంగా ఉన్నట్లు గుర్తించారు. ఈ కారణంగానే ఆయా పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా ఈ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయబోతున్నారు. పభుత్వ పాఠశాలలను విద్యుత్ బిల్లుల భారం నుంచి కాపాడేందుకు సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా జరిగే అవకాశం ఉంటుంది. దీని ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ, టీ-శాట్ ద్వారా జరిగే బోధనకు ఎలాంటి అంతరాయం కలుగవు. తరగతి గదిలో మంచి వెలుతురు, గాలి కోసం ఫ్యాన్లను ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు మంచి వాతావరణంలో చదువులను కొనసాగించే వెసులుబాటు కలుగుతుంది.

# అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు

మంచిర్యాల : అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, గుండా రాజకీయాలకు భయపడనని పెద్దపల్లి ఎంపీ వెంక టేశ్‌నేత అన్నారు. మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని హమాలీవాడలో రూ. 2.80 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో వినాయక గుడి నుంచి గాంధీనగర్ వరకు, రూ.5.85 కోట్లతో భాగ్యలక్ష్మి చికెన్ సెం టర్ నుంచి తిలక్‌నగర్ వరకు రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే దివాకర్‌రావు, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్యతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్ పూదరి సునీత పేరును శంఖుస్థాపన బోర్డుపై పెట్టలేదని, అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని ఆ పార్టీ కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే స్పం దించి అధికారులతో మాట్లాడి ప్రొటోకాల్ పాటించాలని సూచించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మంచిర్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సరిపడా నిధులు కేటాయిస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ చాలా ఏళ్ల క్రితం నుంచి హమాలీవాడ రోడ్డును విస్తరించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారని, అందుకే అండర్‌బ్రి డ్జి నిర్మాణం పూర్తవ్వగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ముఖేశ్‌గౌ డ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుంధర, కౌన్సిలర్లు నల్ల శంకర్, పోరెడ్డి రాజు, హరికృష్ణ, గాదె సత్యం, బోరిగం శ్రీ నివాస్, అంకం నరేశ్, శ్రీరాముల సుజాత, మోతె సుజాత, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు సూచించారు. మండలంలోని చింతపెల్లి గ్రా మంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం కంటి పరీక్షలు చేసుకున్న



వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అనిల్, మాజీ వైస్ ఎం పీపీ ఆకుల రాజేందర్, సర్పంచ్ అక్కల దేవేంద్ర, ఉపసర్పంచ్ అక్కల తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు చుంచు చందు, మధుకర్, మల్లేశ్, రవి, శేఖర్, నరేశ్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఆలయాల అభివృ ద్ధికి బీఆర్ఎస్ ప్రభు త్వం కృషి చేస్తున్నదని పెద్దపెల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్‌నేత, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. మండలంలోని లక్ష్మీకాంతాపూర్ గ్రా మంలో తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ శాఖ నిధులు రూ.22.50 లక్షలతో నిర్మించనున్న శ్రీభక్తాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు.కార్యక్రమంలో ఎంపీ పీ గడ్డం శ్రీనివాస్, నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ నడిపెల్లి విజిత్‌రావు, మంచిర్యాల ఏఎంసీ చైర్మన్ పల్లె భూమేశ్, టీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చుంచు శ్రీనివాస్, బండారి వెంకటేశ్, వైస్ ఎంపీపీ అనిల్, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, స్థానిక సర్పంచ్ బాదినేని సత్యావతి, ఆలయ కమిటీ చైర్మన్ జాబు కాంతారావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జోరుగా జాతీయ రహదారి పనులు



చేర్యాల:సూర్యాపేట-సిరిసిల్ల అనుసంధాన జాతీయ రహదారి 365(బీ)లో అంతర్భాగమైన దుద్దెడ క్రాస్ రోడ్డు నుంచి చేర్యాల మీదుగా జనగామ వరకు రహదారి విస్తరణతో భారీ వృక్షాలు నేలకొరుగుతున్నాయి. ఐదేళ్ల నిర్వహణ వ్యయంతో కలుపుకొని రూ.423.48 కోట్లతో చేపట్టిన పనులు ఊపందుకున్నాయి. నెల రోజుల క్రితమే ప్రారంభమైనప్పటికీ మొదట నిర్వహించిన రహదారి సర్వేకు చాలా రోజులు పట్టింది. ఇప్పుడు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించే పనిలో ఉన్నారు. దుద్దెడ కూడలి నుంచి జనగామ వరకు 45.57 కిలోమీటర్ల రహదారిపై భూసేకరణ ప్రాంతాలు మినహా అంతటా పనులు సాగుతున్నాయి. ఈ రహదారి విస్తరణకు ఆటంకంగా ఉన్న మొత్తం 625 చెట్లను గుర్తించారు. ఇక సిద్దిపేట జిల్లా పరిధి (దుద్దెడ చౌరస్తా నుంచి జనగామ జిల్లా వీఎస్ఆర్‌నగర్ శివారు) వరకు 17 కిలోమీటర్ల దూరంలో 341 వృక్షాలున్నాయి. వాటిని గుర్తించిన అధికారులు గుర్తులు పెట్టారు. వారం రోజులుగా చెట్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. దాదాపు పాతికేళ్లకు పూర్వం నాటిన మొక్కలు.. భారీ వృక్షాలుగా ఎదిగాయి. ఇన్నాళ్లూ రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన ఈ చెట్లు ప్రయాణికులకు చల్లటి నీడను అందించాయి. వేలాది పక్షులకు, తేనెటీగలకు ఆశ్రయమిచ్చాయి. చేర్యాల శివారులో వృక్షాలు తొలగించడంతో దారి బోసిపోతోంది. ఈ విషయమై జాతీయ రహదారుల ఏఈ చేతన్ మాట్లాడుతూ.. నిబంధనల మేరకే చెట్ల తొలగింపు చేస్తున్నట్లు చెప్పారు. వాల్టా చట్టం ప్రకారం ఒక చెట్టు తొలగిస్తే రెండు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సిద్దిపేట-హుస్నాబాద్-ఎల్కతుర్తి వరకు చేపడుతున్న జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపడుతున్న రహదారి వెడల్పు పనుల్లో వేలాది వృక్షాలను తొలగిస్తున్నారు. ఇటీవల హరితహారంలో భాగంగా నాటిన మొక్కలతోపాటు ఐదారు దశాబ్దాల క్రితం వృక్షాలపైనా వేటు పడుతోంది. ఈ మార్గంలో దాదాపు 63 కి.మీ దూరంలో ఉన్న రహదారికి ఇరువైపుల 2327 చెట్లు ఉన్నాయి. వీటిని తొలగించడానికి అటవీశాఖ అనుమతులు పొందారు. గుత్తేదారు వాటిని నరికివేస్తూ అక్కడ నుంచి తొలగిస్తున్నారు. నెల రోజులుగా తొలగింపు పనులు మొదలయ్యాయి. ప్రస్తుతం ఉన్న రహదారికి రెండు వైపులా 50 అడుగుల దూరం వరకు ఉన్న వాటిని తొలగిస్తున్నారు. అనుమతులతోనే తొలగింపు పనులు జరుగుతున్నాయని.. ఇందుకు సంబంధించి సుమారు రూ.25 లక్షలు కంపెనీ గుత్తేదారు చెల్లించారని జాతీయ రహదారి విభాగం ఏఈ అనురాగ్ చెప్పారు. నిర్మాణం పూర్తయ్యాక రెండు వైపులా మొక్కలు నాటి మూడేళ్ల పాటు గుత్తేదారు సంరక్షిస్తారని తెలిపారు.


# విద్యుత్తు కోత.. రైతన్న వెత



మహబూబ్‌నగర్:పాలమూరు జిల్లాల రైతులను త్రీఫేజ్ కరెంట్ ఉ క్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రతి రోజు 12 గంటలకుపైగానే వ్యవసాయానికి అందిస్తున్న విద్యుత్తును నిలిపేస్తుండటంతో పంటల దిగుబడిపై ప్రభావం పడుతోంది. విద్యుత్తు సరఫరా ఎప్పుడుంటుందో? ఉండదో? తెలియక రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 5.44 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. ఈ యాసంగిలో మొత్తం 6.18 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని అధికారుల అంచనా. అందులో 3 లక్షల ఎకరాలు వరి వైపు రైతులు మొగ్గ చూపుతున్నారు. ప్రస్తుతం త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా సరిగా లేకపోవడంతో రైతులు పంట వేయాలా? లేదా? అన్న సంశయంలో ఉన్నారు. గతేడాది యాసంగికి ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇచ్చింది. ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని సాగుకు సిద్ధమైన కర్షకులకు ఇబ్బందులు తప్పడంలేదు. కోయిలసాగర్, భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడానికి అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. మిగతా ప్రాంతాల రైతులకు బోర్లే ఆధారం. వీటి ద్వారా నీటిని పంటలకు అందించాలంటే త్రీఫేజ్ విద్యుత్తు తప్పనిసరి. అదీ కూడా ఓ సమయానికి ఇస్తే రైతులు సాగు కోసం ఏర్పాట్లు చేసుకునేవారు. ఒక్కో జిల్లాలో ఒక్కో సమయంలో త్రీఫేజ్ విద్యుత్తు నిలిపేస్తున్నారు. ఆ ప్రాంతాల్లో ఫీడర్‌ను బట్టి త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేసే సమయాల్లో మార్పులు చేస్తున్నారు. ప్రతి రోజు 12 గంటలకుపైగానే కరెంట్‌ను ఆపేస్తున్నారు. కరెంట్ ఇస్తున్న సమయంలోనూ తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. హన్వాడ మండలం ఏనెమీదితండాకు చెందిన రైతు శంకరయ్య తనకున్న ఎకరా 30 గుంటల భూమిలో వివిధ పంటలు వేశారు. ఎకరా స్థలంలో వరి వేయగా మిగతా స్థలంలో మిరప, కూరగాయాలు సాగు చేస్తున్నారు. ఉన్న ఒక్క బోరే పంట నీటి తడులకు ఆధారం. సాయంత్రం 6 గంటలకు ఇచ్చే త్రీఫేజ్ విద్యుత్తును ఆపేసి మరుసటి 6 గంటలకు ఇస్తున్నారు. పగలు కూడా తరచూ కరెంట్ తీసేస్తుండటంతో సాగునీటికి ఇబ్బందిగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో త్రీఫేజ్ కరెంట్ ఇస్తారేమోనన్న ఆశతో పొలం వద్దే పడుకుంటున్నారు. నారాయణపేట జిల్లా మరికల్‌కు చెందిన మహిళా రైతు లక్ష్మి మూడెకరాలు కౌలుకు తీసుకుని వరి వేశారు. సాగుకి ఒక్క బోరు నీరే ఆధారం. మధ్యాహ్నం 3 గంటలకు విద్యుత్తు పోయి మళ్లీ తెల్లవారుజామున వస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోరోజు ఒక్కో సమయంలో కరెంట్ 12 గంటలకుపైగానే తీస్తుండటంతో వరి సాగు ఎలా చేయాలనే బెంగ పట్టుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి సమస్య ఉండదు : గ్రిడ్ నుంచి విద్యుత్తు కొరత ఉండడంతో ప్రస్తుతం పూర్తిస్థాయిలో కరెంట్ ఇవ్వలేకపోతున్నాం. ప్రస్తుతం గ్రిడ్ నుంచి విద్యుత్తు సరఫరా జాతీయస్థాయిలో ఉంటుంది. 2,000 మెగావాట్ల విద్యుత్తు అవసరం. రోజుల్లో తీరుతుంది. ఫిబ్రవరి 1 నుంచి ఎలాంటి సమస్య ఉండదు. ఎప్పటిలాగానే యథావిధిగా 24 గంటల విద్యుత్తును వ్యవసాయానికి అందిస్తాం.

# ధర తగ్గి.. ఉల్లి రైతు దిగాలు

సదాశివపేట:ఆరుగాలం కష్టపడి పండించిన ఉల్లి పంటకు విపణిలో గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టపోతు న్నారు. సాగుకు పెట్టిన పెట్టుబడులైనా రాక ఆందోళన చెందుతున్నారు. ఉల్లి ధర రోజురోజుకు పడిపోవడమే కారణం. జనవరి మొదటి వారంలో క్వింటాలుకు రూ1900-2050 వరకు ధర పలికింది. ప్రస్తుతం క్వింటాలుకు రూ.1350-1500 మాత్రమే పలుకుతోంది. పది రోజుల వ్యవధిలోనే క్వింటాలకు రూ.550 వరకు తగ్గింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించక ఉల్లి దిగుబడులూ గణనీయంగా తగ్గాయి. సంగారెడ్డి జిల్లాలో రెండు వేలు, వికారాబాద్ జిల్లాలో 3200 ఎకరాల్లో ఉల్లి పంట సాగయింది. ఎరువులు, కూలీల రేట్లు పెరగడంతో ఎకరా సాగుకు రూ.25 వేల వరకు పెట్టుబడి వ్యయమైనట్టు రైతులు చెబుతున్నారు. దిగుబడి సగటున 50 క్వింటాళ్ల వరకు రావాల్సి ఉండగా.. 30-35 క్వింటాళ్లు దాటడం లేదంటున్నారు. కొండాపూర్, సదాశివపేట, జహీరాబాద్, కోహీర్, రాయికోడ్, పుల్కల్, మునిపల్లి మండలాలతో పాటు.. వికారాబాద్ జిల్లాలోని మోమిన్‌పేట, మర్పల్లి, వికారాబాద్, బంట్వారం తదితర ప్రాంతాల కర్షకులు సదాశివపేట విపణికి ఉల్లి దిగుబడులు తీసుకొస్తారు. ప్రస్తుతం ధర ఆశాజనకంగా లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదాశివపేటకు జనవరి మొదటి వారంలో రోజుకు వంద క్వింటాళ్ల వరకు వచ్చే ఉల్లిగడ్డ.. ఇప్పుడు 300 నుంచి 500 క్వింటాళ్ల వరకు చేరుతోంది. విపణికి అధిక మొత్తంలో దిగుబడులు రావడమూ ధర తగ్గడానికి కారణమని వ్యాపారులు తెలిపారు. ఇంకా



ఎక్కువగా వస్తే మరింత తగ్గే అవకాశం ఉందంటున్నారు. ఉల్లి గడ్డలను నిల్వ చేసే వసతులు సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల పరిధిలో పెద్దగా లేవు. రైతులు పండించిన ఉల్లినంతా ఒకేసారి అమ్మకానికి తీసుకొస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని వ్యాపారులు సిండికేటుగా మారి ధరలను తగ్గిస్తున్నారని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. పది రోజుల వ్యవధిలోనే తగ్గిన ధరలనే ఇందుకు ఉదహరిస్తున్నారు. ప్రజలకు చిల్లరగా రూ.25కు కిలో చొప్పున విక్రయిస్తున్నా.. పండించిన రైతులకు లాభాలు లేవంటున్నారు. ప్రభుత్వం వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయమని ప్రకటించి.. పంటల విక్రయ సమయంలో పట్టించుకోవడం లేదంటున్నారు. ఇతర పంటల మాదిరిగానే మద్దతు ధర అమలు చేస్తేనే ఉల్లి సాగు గిట్టుబాటు అవుతుందని కోరుతున్నారు.

# ధర పెరిగింది.. భారం తప్పనుంది

చేగుంట:విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు సర్కారు చర్యలు చేపట్టింది. మధ్యాహ్న భోజనానికి అందించే ధరలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వంట నిర్వాహకులకు భారం తప్పనుంది. కొద్ది నెలలుగా ఏజెన్సీలకు వేతనాలు, బిల్లులు సకాలంలో రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనికి తోడు పెరిగిన నిత్యావసరాల ధరల నేపథ్యంలో నిర్వహణ భారంగా మారిందని ఆవేదన చెందారు. చాలా ప్రాంతాల్లో ఎవరూ రాకపోవడంతో అక్షయ పాత్రకు అప్పగించారు. కొన్ని చోట్ల ఉపాధ్యాయులు, సర్పంచులు వారికి ఇబ్బందిలేకుండా చూస్తామని చెప్పడంతో వంట చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 624, ప్రాథమికోన్నత పాఠశాలలు 128, జడ్పీ ఉన్నత పాఠశాలలు 148, తెలంగాణ ఆదర్శ పాఠశాలలు 7 ఉన్నాయి. వీటిలో సుమారు లక్ష వరకు విద్యార్థులు ఉన్నారు. వీటికి సన్నబియ్యాన్ని ప్రభుత్వమే సరఫరా చేస్తోంది. కూరగాయలు, పప్పు, ఇతర వస్తువులు, కోడిగుడ్లు మాత్రం నిర్వాహకులు కొనుగోలు చేస్తున్నారు. మెనూ ప్రకారం పాఠశాలలు పనిచేసే ఆరు రోజుల్లో సోమ, బుధ, శుక్రవారాల్లో విద్యార్థులకు గుడ్డు ఇవ్వాలి. అలాగే రోజు పప్పు, ఒక కూర తప్పకుండా వండి పెట్టాలి. గుడ్ల ధరలు పెరగటంవల్ల నిర్వాహకులకు భారంగా మారింది. దీంతో



జిల్లాలో చాలా పాఠశాలలో వారంలో ఒకటి, రెండు సార్లు మాత్రమే ఇస్తున్నారు. పెంచిన ధరలను 2022 అక్టోబరు 1 నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. దీనివల్ల మధ్యాహ్న భోజనం వండే నిర్వాహకులకు ఉపశమనం లభించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అక్టోబరు, నవంబరు, డిసెంబరుకు సంబంధించిన బిల్లులు పెంపుతో మళ్లీ ఇవ్వాల్సి ఉంటుంది. మూడు నెలల్లో విద్యార్థుల సంఖ్య పెంపు మొత్తాన్ని గణించి బిల్లులు సమర్పిస్తేనే మొత్తం నిర్వాహకుల ఖాతాల్లో జమచేసే అవకాశం ఉంటుంది.

# ఆర్టీసీకి తగ్గిన ఆదాయం



ఉదయగిరి:ఆర్టీసీ డిపో నుంచి సంక్రాంతి పండగకు నడిపిన ప్రత్యేక బస్సు సర్వీసుల ద్వారా రూ.12,30,687 ఆదాయం వచ్చింది. ఉదయగిరి ప్రాంతం నుంచి పలు రాష్ట్రాలకు వలసలు అధికం. ఉద్యోగం, చదువుల నిమిత్తం కొందరు, ఎక్కువ మంది జీవనోపాధికి వలసెల్లి ఇతర రాష్ట్రాల్లో జీవనం సాగిస్తున్నారు. ప్రత్యేక బస్సులు నడిపారు. ఉదయగిరి ప్రాంతం నుంచి ఇతర రాష్ట్రాలకు వలసెల్లి జీవనం సాగిస్తున్న వారి కోసం పండగ సమయంలో డిపో నుంచి 16 ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేశారు. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై మార్గాల్లో నడిపారు. మొత్తం 13,758 కిలోమీటర్లు బస్సులు తిప్పి పండగ సమయంలో తీసుకురాగా రూ.4,76,929 ఆదాయం వచ్చింది. అలాగే పండగ ముగిసిన తరువాత తిరిగి వారి ప్రాంతాలకు తీసుకెళ్లేలా బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ మార్గాల్లో 25 బస్సు సర్వీసులను నడిపారు. మొత్తం 18,964 కిలోమీటర్లు బస్సులు తిరిగి పండుగకు వచ్చిన వలసవాసులను వారు జీవనోపాధి పొందుతున్న ప్రాంతాలకు తరలించారు.

# కాన్పులకు కొండంత అండ



ఖమ్మం:పురిటి నొప్పులు పునర్జన్మతో సమానమంటారు. కాన్పు సమయంలో అనుకోని ఆపద వస్తుందేమోనన్న భయంతో ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి రూ.వేలకువేలు ధారపోసేవారు. ప్రస్తుతం ప్రసూతి సేవలకు ప్రభుత్వ దవాఖానాలు కొండంత అండగా నిలుస్తున్నాయి. ఖమ్మం జిల్లా ప్రధాన ప్రభుత్వాస్పత్రితోపాటు ఆరు వైద్య విధాన పరిషత్ దవాఖానాలు, 30 పీహెచ్‌సీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వాస్పత్రితో పాటు ఏడు వైద్యవిధాన పరిషత్ దవాఖానాలు, 29 పీహెచ్‌సీల్లో ప్రసూతి సేవలు అందుతున్నాయి. పీహెచ్‌సీల్లో సాధారణ కాన్పులు మాత్రమే చేస్తున్నారు. శస్త్రచికిత్సలు చేయాల్సి వస్తే జిల్లా ఆస్పత్రికి తరలిస్తున్నారు. కొన్నేళ్లుగా ప్రైవేటులో కంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాల సంఖ్య ఎక్కువగా నమోదవుతోంది. ఖమ్మం జిల్లాలో 2017 నుంచి 2023 జనవరి 24 వరకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో 52,090 ప్రసవాలు జరిగాయి. వీటిలో సాధారణం- 21,586 (41.44శాతం), శస్త్రచికిత్సలు- 30,504 (58.56శాతం) ఉన్నాయి. ప్రైవేటు దవాఖానాల్లో 48,924 ప్రసవాలు జరిగాయి. వీటిలో సాధారణం- 8,479 (17.33శాతం), శస్త్రచికిత్సలు- 40,445 (82.67శాతం) ఉన్నాయి. భద్రాద్రిలో 2022లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 10,537, ప్రైవేటులో 4,250 ప్రసవాలు జరిగాయి. ప్రభుత్వ పథకాలు, వైద్యసేవలు మెరుగుపడటం వల్లే సర్కారు దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య ఏటా పెరుగుతోంది. ప్రస్తుతం చాలా ప్రభుత్వాస్పత్రుల్లో పడకలు దొరకని పరిస్థితి నెలకొంది. తొలి మూడు నెలల పాటు వైద్యపరీక్షలు చేయించు కున్న గర్భిణుల బ్యాంకు ఖాతాల్లో రూ.3వేలను సర్కారు జమచేస్తోంది. పోషకాహారం కోసం ఈ డబ్బులను గర్భిణులు వినియోగించుకోవాలి. ధర్మాసుపత్రిలో ఆడబిడ్డ జన్మిస్తే రూ.13 వేలు, మగబిడ్డ అయితే రూ.12 వేలను ప్రభుత్వం అందిస్తోంది. శిశువు పోషణకు అవసరమైన 16 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్లను డిశ్చార్జి రోజు పంపిణీ చేస్తోంది. నా కూతురు రెండో కాన్పు కోసం ఓప్రైవేటు ఆస్పత్రికి వెళ్లాం. బీపీ ఎక్కువుందని, ఫిట్స్ వస్తాయని చేర్చుకోలేదు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**